# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

21.12.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 171 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## బెంగాల్లో మహా జంగిల్ రాజ్

- చొరబాటుదారులకు అండగా మమత
- విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ



**కోల్‌కతా, డిసెంబర్ 20:** తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు.

మిగతా 4 లో

## ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

- కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారని ఆరోపించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ స్థానే కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్

మిగతా 2 లో




## దేశాన్ని నడిపించే వ్యవస్థకు పీఎస్సీలే పునాది

- న్యాయమైన నియామకాలే దేశ భవిష్యత్తు
- జాతీయ పీఎస్సీ సదస్సు ముగింపులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- దేశ పాలనకు వెన్నెముక : డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, డిసెంబర్ 20:** దేశ నిర్మాణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర అత్యంత కీలకమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు. వికసిత భారత్‌ఏ2047 లక్ష్య సాధనలో పాలన నాణ్యతతో పాటు సంస్థలను నడిపే వ్యక్తుల నాణ్యతే నిర్ణాయకమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్ల సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, అర్హత, నిష్పక్షపాతత్వం, నైతిక విలువలతో కూడిన అధికారుల ఎంపిక రాజ్యాంగబద్ధ సంస్థలైన పీఎస్సీల ప్రధాన బాధ్యత అని అన్నారు. మెరిట్ పాటించడమే కాదు, అది స్పష్టంగా కనిపించేలా ఉండాలి అని నొక్కి చెప్పారు. పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, అనామక మూల్యాంకనం, పాక్షికత లేని మార్కింగ్ విధానాలు తప్పనిసరని, అవకతవకలపై సున్నా సహనం పాటించాలని సూచించారు.

మిగతా 3 లో



## వైద్య విద్య ప్రమాణాల పెంపు

03

- పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
- ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## ఇక ప్రజల్లోకి కేసీఆర్!

- నేడు తెలంగాణ భవన్‌కు..
- బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం
- నదీ జలాలు, ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ

02



## బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

- అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

02



## ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

- ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
- అజ్మీర్ దర్గాకు సీఎం చాదర్ సమర్పణ



**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి,

మిగతా 2లో



## రాజధాని రైలు ఢీకొని 8 ఏనుగులు మృతి

04

## నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు.. బీజేపీలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03





## పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం

03

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ ఆదివారం 21 డిసెంబర్ 2025



# నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 20:** సీఎం రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ పక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు. కాంగ్రెస్ నేతలు ఈ కేసులను రాజకీయ కుట్రతో మోపినవని విమర్శిస్తున్నారు.

# రంగంలోకి సజ్జనార్ 'సిట్'

**ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు ● ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం**




**హైదరాబాద్, డిసెంబర్ 20:** అక్రమ ట్యాపింగ్ కేసులో దాదాపు 21 నెలల తర్వాత తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అయితే, 9మంది పోలీసు అధికారులతో ఏర్పాటైన ఈ సిట్‌కు హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ పర్యవేక్షణలో పనిచేయనున్నది. అయితే, కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు ఈ నెల 26 వరకు సుప్రీంకోర్టు గడువు ఇవ్వడంతో శనివారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కొత్త సిట్ సభ్యులతో మొదట సీపీ సజ్జనార్ సమావేశమయ్యారు. మొదట ఎక్కడి నుంచి విచారణకు ప్రారంభించాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఇప్పటికే సిట్ సభ్యుల్లో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న విజయ్ కుమార్ కూడా ఉండటంతో ఆయన వద్ద కేసుకు సంబంధించి పూర్తి సమాచారం ఉంది. ఆయన హయాంలోనే కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ నుంచి సీసీఎస్ ఆఫీసుకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మళ్లీ జూబ్లీహిల్స్ పీఎస్‌కు తీసుకొచ్చారు. విచారణలో భాగంగా సిట్ టీమ్ ప్రభాకర్ రావును ఓ ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి విచారిస్తున్నట్లుగా తెలుస్తోంది. టెలిగ్రాఫ్ యాక్ట్ నిబంధనలు ఉల్లంఘించి ఫోన్లు ట్యాప్ చేసేందుకు ఎవరి ఆదేశాల మేరకు ఆర్డర్లు జారీ చేశారనే విషయాలపై కూడా లాగుతున్నట్లుగా సమాచారం. కేసు నమోదైన తర్వాత కీలక ఆధారాలైన హార్డ్ డిస్కులు, ఎలక్ట్రానిక్ డేటా, ఫోన్లు, ల్యాప్‌టాప్, ఐక్లౌడ్ పాస్‌వర్డ్స్ ఏం చేశారు, ఎందుకు ధ్వంసం చేశారని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు.

# కాసిపేట శివారులో పులి సంచారం

**మంచిర్యాల, డిసెంబర్ 20:** మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది బుగ్గ శివాలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు.కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పెద్దపులి.. అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో బుగ్గగూడ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే. కాసిపేట, తిర్యాణి మధ్య విస్తరించి ఉన్న అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి మళ్ళీ జనావాసాలకు దగ్గరగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుగ్గ దేవాలయం వెనుక వైపు పెద్దపులి సంచరించగా, వాటి ఆధారంగా అది మాదారం వైపు వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శివారు గ్రామాల్లో, బుగ్గగూడెం గ్రామ పంచాయతీలో పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. అడవిలోకి వెళ్లొద్దని, పశువులను తీసుకుపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

# అజ్మీర్ దర్గాకు ప్రభుత్వ చాదర్

హైదరాబాద్, డిసెంబర్ 20: అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి చాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా సీంతో పాటు మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అలాగే టెమ్రిస్‌వైస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చాదర్ సమర్పణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పట్ల గౌరవం, సమానత్వం, సోదరభావాన్ని చాటిందని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.



# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని తెలిపారు. అయితే, గతంలో సోనియాగాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..



# పొగమంచు.. ప్రతికూల వాతావరణం

**మోడీ హెలికాప్టర్ వెనక్కి మళ్లింపు**

**కోల్‌కతా, డిసెంబర్ 20:** పశ్చిమ్ బెంగాల్ లోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అధికారులు దారి మళ్లించారు . షెడ్యూల్ ప్రకారం, మోదీ శనివారం ఉదయం 10:30 గంటలకు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగి, 11:15 గంటలకు హెలికాప్టర్ ద్వారా తాహెర్‌పుర్‌కు చేరుకోవాల్సి ఉండగా.. పొగ మంచు, అననుకూల వాతావరణం ఆటంకం కలిగించాయి. ఫలితంగా ఆయన అదే హెలికాప్టర్‌లో కోల్‌కతాకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోదీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు. దీంతో ఆయన పర్యటన ఆలస్యమైనట్టు పేర్కొన్నారు. నాదియా జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొని.. రూ.3,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాల్సి ఉంది. దీంతో పాటు ఎన్‌హెచ్-34లోని బరజగులి-కృష్ణానగర్ సెక్షన్‌లో 66.7 కి.మీ నాలుగు లేన్ల విస్తరణ, ఉత్తర 24 పరగణాల జిల్లాలో అదే రహదారిలోని 17.6 కి.మీ. బరసత్-బరజగులి సెక్షన్‌లో నాలుగు లేన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు కోల్‌కతా, సిలిగురి మధ్య కీలక అనుసంధాన లింకులుగా పనిచేయనున్నాయి. అయితే.. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయన అక్కడకు వెళ్లలేకపోయారు.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

మొదటి పేజీ తరువాయి

రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. 20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్ఆర్ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజీఎన్ఆర్ఈజీఏతో మహాత్మాగాంధీ కలస సాకారానికి పటిష్టమైన అడుగు వేశాం' అని సోనియాగాంధీ చెప్పారు. దేశంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిల్లేని వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందని, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏతో ఉపాధి వలసలకు క్లెళం పడిందని,



ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందని, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయని చెప్పారు. అయితే ఎంజీఎన్ఆర్ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందని, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందని తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదని, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదని, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించామని చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూముల్లేని పేదల ప్రయోజనాలపై దాడి జరిపారని అన్నారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం పోరాడానని, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్థరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీని అవమానించి, పని హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతామని మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.

# దేశాన్ని నడిపించే వ్యవస్థకు పీఎస్సీలే పునాది

మొదటి పేజీ తరువాయి

డిజిటల్ పాలన, సామాజిక సమగ్రత, మౌలిక వసతులు, వాతావరణ చర్యలు వంటి జాతీయ ప్రాధాన్యాల అమలుకు నైతికత, నాయకత్వం, భావోద్వేగ మేధస్సు కలిగిన సివిల్ సర్వెంట్లు అవసరమని పేర్కొన్నారు. ప్రతిభా సేతు వంటి కార్యక్రమాల ద్వారా సరైన ప్రతిభను సరైన స్థానాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పాలనకు పునాది వేయడంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తూ, వికసిత, ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశాన్ని ముందుకు నడిపిస్తాయని ఉపరాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.

**దేశ పాలనకు వెన్నెముక : డిప్యూటీ సీఎం భట్టి**

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర నియామక విధానాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు తగిన స్థానం దక్కుతుందని ఆయన అన్నారు. పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలెండర్ అమలు తప్పనిసరి అని, జాప్యాల వల్ల యువతలో నిరాశ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు ప్రణాళికతో పరీక్షలు నిర్వహిస్తే వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని చెప్పారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని ప్రశంసిస్తూ, కమిషన్ చైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు సంఖ్యలకే పరిమితం కాకుండా వాస్తవిక ఫలితాలు ఇచ్చేలా కమిషన్లు బాధ్యత వహించాలని, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు అందేలా కోచింగ్, సడలింపులు, పర్యవేక్షణ వ్యవస్థలు బలోపేతం చేయాలన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలని, రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా సంస్కరణలకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.




# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

- పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
- ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

**హైదరాబాద్, డిసెంబర్ 20:** రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.



# నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు.. బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్, డిసెంబర్ 20:** రేవంత్.. ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు... నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్ ఇంట్లోని మహిళలను, పిల్లలను, మనువడి గురించి నేను మాట్లాడను. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబ సభ్యుల విషయంలో నేను చిల్లర రాజకీయాలు చేయనన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసింది. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు. కేసీఆర్ ఆదివారంఅన్ని విషయాలపై దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ÷ర్ అయ్యారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి హనీమూన్ ముగిసిందంటూ ఆయన ఎద్దేవా చేశారు. శనివార తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లోకల్ బాడీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ కార్యక్రమం ఉంటుంది. కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం ఉ ంటుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు...కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో ప్రెస్ మీట్ పెట్టి.. బీఆర్ఎస్ లోనే ఉన్నామనటం పెద్ద కామెడీగా ఉంది. పంచాయతీ ఎన్నికల విషయంలో రేవంత్ చెప్తోన్న 66శాతం నిజమైతే.. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైపోల్స్ కు రావాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ గా నేను ఫెయిల్ కాదు. నేను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక32జిల్లా పరిషత్, 136మున్సిపాలిటీలు గెలిచాము. రేవంత్ సీఎం అయ్యాక.. సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించ లేదు. నేను ఐరన్ లెగ్ కాదు.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించరు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారు. అలానే గ్రేటర్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదు. జీహెచ్ఎంసీని మూడు కార్పోరేషన్లు చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా ఉంది. అయితే గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై కూడా సీఎంకు స్పష్టత లేదు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది.ఫార్ములా ఈ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్‌కు అర్థమైంది. రేవంత్ పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. కాంగ్రెస్ పాలన దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రకు వెళ్ళిపోతున్నాయి. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లింది. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. టైమ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు, రేవంత్ రెడ్డికి ప్రజలు సరైన తీర్పు ఇస్తారు. ఇక 42శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వమని చెప్పటానికి రేవంత్ ఎవరు? మేము పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30శాతం సీట్లు బీసీలకు ఇచ్చాము. ఆయన నుంచి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మార్కెట్ యార్డ్ లు బీసీలకు ఇచ్చాము. అలానే విద్యా, ఉపాధిలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ దుబే గృహప్ర వేశానికి తెలంగాణ సీఎం ఎందుకు వెళ్లారో రామచంద్ర రావు చెప్పాలి. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్ళల్లో జరుగుతున్నాయో మాకు తెలుసు. దేశ రాజధాని ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ లో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీనే. తెలంగాణ సీఎం రేవంత్.. ఒక కాలు కాంగ్రెస్ లో.. మరొక కాలు బీజేపీలో ఉంచారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉందని అంటున్నారు. కిషన్ రెడ్డి మాకు చేసింది ఏంటో చెప్పాలి' అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# నేడు తెలంగాణ భవన్‌కు కేసీఆర్

- సాగునీటి హక్కులపై సమరశంఖం
- బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ
- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ సిద్ధం
- మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కేసీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉ ద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

- అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌పై కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజ మెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అం టు ఓన్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్ లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికా రం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈసారి ఎప్పు డు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ గానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతా నన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యాయని నిలదీసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులు కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదని ఇరు పార్టీలపై బండి సంజయ్ ధ్వజమెత్తారు .కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలన అద్భుతంగా సాగుతోందని బండి సంజయ్ కొనియాడారు. 'ఏపిలో కూటమి పాలనకు వందకు వంద మార్కులు పడతాయి. ఈ విషయంలో అనుమానాలున్నవారు మూర్ఖులు. అలాంటివారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఏపిలో అభివృద్ధిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కూటమి పాలనపై ప్రశంసలు కురిపించారు.

# పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

## 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం



**హైదరాబాద్, డిసెంబర్ 20:** పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్టానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయ లేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో స రిగా పనిచేయని 16మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పు బట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రె స్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.




# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

## జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం

### ప్రతి జిల్లాలో రోడ్డు సేఫ్టీ ఫోర్స్, కమిటీ సమావేశాలు తప్పనిసరి

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబర్ 20:** రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి నెలలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్ బృందాలు ఏర్పాటు చేయాలని, ఈ నెలాఖరులోపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యా, సంక్షేమ శాఖలు సమన్వయంతో రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గత ఏడాది రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు %-% 7,949 మరణాలు సంభవించాయని పేర్కొంటూ, రాష్ డ్రైవింగ్, నిబంధనల ఉల్లంఘనే ప్రధాన కారణమన్నారు. విద్యార్థులు, డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, హెల్మెట్, సీటు బెల్ట్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా ఉన్నందున ఎన్ఫోర్స్‌మెంట్ పెంచాలని, గోల్డెన్ అవర్‌లో క్యాష్‌లెస్ చికిత్స, రహవీర్ గుడ్ సమారిటన్ స్కీమ్ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. 2025 జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలతో నిర్వహించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అభినందనలు పొందేలా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

## కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 20:** పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉ ందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉ ండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి


## రాధాకృష్ణకు మంత్రి శ్రీధర్ బాబు స్వాగతం

**హైదరాబాద్, డిసెంబర్ 20:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్మ ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్మకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# బీజేపీలో చేరిన నటి ఆమని

## మోడీ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 20:** టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ లో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను పంచుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీయురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు.



సంపాదకీయం

# గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి!

తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. మున్ముందు మరోమారు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖాజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిదర్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల ప్రక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యధికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. నేడు ప్రతి గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే పంచాయితీలు బలపడాలి. పంచాయితీల్లో పన్నుల వసూళ్లపైనే కాకుండా స్వయం సమృద్ధి సాధించేలా పాలన సాగించాలి. గ్రామపాలనకు అర్థం మారాలి. సర్పంచ్‌లు కేంద్రంగా కార్యకలాపాలు సాగాలి. ధాన్యం సేకరణ మొదలు, నీటి సరఫరా, విద్యుత్ వినియోగం, ఉచిత విద్యుత్‌పై అజమాయిషీ వంటి అనేక విషయాలు గ్రామ సర్పంచ్‌లకు తెలిసేలా జరగాలి. అభివృద్ధి సంక్షేమంలో వారిని బాధ్యులను చేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాది వేయాలి.

# సిరియాపై అమెరికా ప్రతీకార దాడి!

● ఐసిస్ స్థావరాలపై క్షిపణుల వర్షం!

**న్యూయార్క్, డిసెంబర్20:** తమ సైనికులపై దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిజ్ఞకు, సిరియా గగనతలం సాక్ష్యంగా నిలిచింది. తమ బలగాలపై దాడికి పాల్పడిన ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ఉగ్రవాదులే లక్ష్యంగా, అమెరికా బలగాలు సిరియాలో భీకర వైమానిక దాడులు జరిపాయి. ఉగ్రవాదుల శిక్షణా శిబిరాలు, ఆయుధ డిపోలను క్షిపణులతో నేలమట్టం చేశాయి. ఈ నెలలో, సిరియాలోని చారిత్రక నగరం పాల్మిరా సమీపంలో, అమెరికన్, సిరియా దళాల సంయుక్త కాన్వాయ్‌పై ఐసిస్ ఉగ్రవాదులు మెరుపుదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు అమెరికన్ సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై తీవ్రంగా స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రతీకారం తీర్చుకుంటామని శపథం చేశారు. తమ సైనికుల మృతికి బదులుగా, అమెరికా సెంట్రల్ కమాండ్ పక్కా ప్రణాళికతో ఈ ప్రతీకార దాడులను నిర్వహించింది. కొన్ని రోజులుగా, సిరియాలోని ఐసిస్ ఉగ్రవాదుల కదలికలు, శిక్షణా శిబిరాలపై అమెరికా నిఘా వర్గాలు డేగ కన్నుతో పహారా కాశాయి. పక్కా సమాచారంతో, సరైన సమయం చూసి, ఐసిస్‌కు చెందిన శిక్షణా కేంద్రాలు, ఆయుధ డిపోలు, కమ్యూనికేషన్ కేంద్రాలపై క్షిపణులతో విరుచుకుపడ్డారు.






ఈ దాడుల్లో అనేక మంది ఉగ్రవాదులు మరణించారని, వారి కార్యకలాపాలకు కీలకమైన మౌలిక సదుపాయాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) ప్రకటించింది. ఈ దాడుల ద్వారా, అమెరికా ప్రపంచానికి, ముఖ్యంగా ఉగ్రవాద సంస్థలకు ఓ గట్టి సందేశాన్ని పంపింది. "ఉగ్రవాదంపై పోరాటంలో భాగంగా, మా సైనికుల ప్రాణాలకు హాని తలపెట్టే ఏ శక్తినీ వదిలిపెట్టబోం. మా పౌరులపై దాడికి పాల్పడిన వారు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా, వెతికి పట్టుకుని శిక్షిస్తాం." అని వైట్‌హౌస్ ప్రకటన చేసింది.

# రాజధాని రైలు ఢీకొని 8 ఏనుగులు మృతి



**గౌహతి:** అస్సాంలో జరిగిన రైలు ప్రమాదంలో 8 ఏనుగులు మృతిచెందాయి. సాయిరంగ్-న్యూఢిల్లీ మధ్య నడిచే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఏనుగుల గుంపును ఢీకొట్టింది. అస్సాంలోని హెూజాయ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున 2.17 నిమిషాలకు ప్రమాదం జరిగినట్లు అధికారులు చెప్పారు. దీంతో ఆ మార్గంలో వెళ్తున్న రైళ్లకు అంతరాయం ఏర్పడింది. ఏనుగులను ఢీకొన్న రైలు పట్టాలు తప్పింది. అయిదు బోగీలు డిరేల్ అయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎవరికీ గాయాలు కాలేదు. మిజోరం రాష్ట్రంలో ఐజ్వాల్ సమీపంలో ఉన్న సాయిరంగ్ నుంచి ఢిల్లీలోని ఆనంద్ విహార్ టర్మినల్ వరకు రాజధాని రైలు వెళ్తోంది. గౌహతి పట్టణానికి సుమారు 126 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన నేపథ్యంలో యాక్సిడెంట్ రిలీఫ్ రైళ్లు, రైల్వే అధికారులు ఆ ప్రాంతానికి హుటాహుటిన వెళ్లారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. రైలు పట్టాలు తప్పడం వల్ల.. ఏనుగుల శరీర భాగాలు ట్రాక్‌పై చెల్లాచెదురుగా పడినట్లు అధికారులు చెప్పారు. అస్సాం ఎగువ భాగంతో పాటు ఈశాన్య రాష్ట్రాలకు వెళ్లాల్సిన రైళ్లకు అంతరాయం ఏర్పడింది. డిరేల్ అయిన కోచ్‌ల్లో ఉన్న ప్రయాణికులను ఇతర కంపార్ట్‌మెంట్లకు మార్చారు. అయితే ఎలిఫెంట్ కారిడార్ కాని ప్రాంతంలో ప్రమాదం జరగడం అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నది. రైల్వే ట్రాక్‌పై ఏనుగులు ఉన్నట్లు లోకో పైలెట్ గురించాడు. ఆ వెంటనే అతను ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేశాడు. అయినా కానీ రైలును ఏనుగులు ఢీకొన్నాయి. ఆ ఫలితంగా రైలు పట్టాలు తప్పింది.

# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

## గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు

## అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ

**న్యూయార్క్, డిసెంబర్ 20:** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదు-రవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.






# జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలి : మోదీ

**ఢిల్లీ, డిసెంబర్20:** జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బెంగాల్‌లో ఆయన పర్యటించారు. పశ్చిమ బెంగాల్‌లోని తాహేర్‌పూర్‌కు వెళ్లారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ ల్యాండింగ్ సాధ్యం కాలేదు. కొంతసేపు హెలిప్యాడ్‌పై చక్కర్లు కొట్టి కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకుంది. ప్రధాని విమానాశ్రయం నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన బంకిం చంద్ర ఛటర్జీకి నివాళులర్పించారు. వందేమాతరం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి మంత్రమని, వందేమాతరాన్ని దేశ నిర్మాణానికి మంత్రంగా మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో భుజం భుజం కలిపి నడుస్తోందని తెలిపారు. జీఎస్టీ బెంగాల్‌తో సహా దేశ వ్యాప్తంగా ప్రజలకు గొప్ప ఉపశమనం ఇచ్చిందని, దుర్గాపూజ, ఇతర పండుగల సమయంలో దేశవ్యాప్తంగా ప్రజల చాలా ప్రయోజనం పొందారన్నారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ నుంచి రక్షణ లభిస్తోందని ఆరోపించారు. గంగానది బీహార్ మీదుగా బెంగాల్‌కు ప్రవహిస్తుందని, బీహార్ బెంగాల్‌కు మార్గం చూపిందని పేర్కొన్నారు. బెంగాల్‌ను జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. తాను బెంగాల్ ప్రజలకు మనస్ఫూర్తిగా అంకితమయ్యానని, రాష్ట్రానికి నిధుల కొరత లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్న ఆయన.. బీజేపీని వ్యతిరేకించాలనుకుంటే టీఎంసీ వ్యతిరేకించవచ్చని, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం అర్థరహితమన్నారు. బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని రూ.3200 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు. నదియా జిల్లాలోని జాతీయ రహదారి-34లోని బర్జగులి-కృష్ణానగర్ సెక్షన్‌కు చెందిన 66.7 కిలోమీటర్ల పొడవైన 4వరుసల రహదారిని ప్రారంభించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్-బర్జగులి సెక్షన్‌కు చెందిన 17.6 కిలోమీటర్ల పొడవైన నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన చేశారు.

# విదేశాల్లో జాబ్ ఆఫర్స్!?

## అంతా మోసం


**లక్షలు దండుకుంటున్న ట్రావెలింగ్ ఏజెంట్లు**

- యూరప్-రష్యా పేరుతో మోసగాళ్ల ఆగడాలు
- జగిత్యాల జిల్లాలో అక్రమ ట్రావెల్స్ ఏజెంట్ల దందా
- అనుమతులు లేని ఏజెన్సీలు యువతను వలలోకి లాగుతున్న వైనం
- వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆకర్షణీయ ప్రకటనలు




'పెడతాంటే ఆశ ఎక్కువ.. కొడతాంటే భయమెక్కువ'.! ఉన్న ఊళ్లో ఉపాధి దొరకట్లేదని.. ఉన్నయమ్ముకుని ఊరిడిచి బతుకుదెరువు కోసం బయలుదేరితే బతుకు 'బర్బాద్' చేసుకుంటున్నారు చాలా మంది యువకులు.! జగిత్యాల జిల్లాలో అనుమతులు లేని 'ట్రావెల్స్ ఏజెంట్లు' యూరప్, రష్యా దేశాలకు ఉద్యోగాలు, వర్క్ వీసాలు, స్టడీ వీసాలు ఇస్తామని ప్రచారం చేసి నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారు. వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ఆకర్షించి లక్షల రూపాయలు వసూలు చేసి, విజిట్ వీసాలపై పేద ఆఫ్రికా, ఆసియా దేశాలకు పంపి 'మానవ అక్రమ రవాణా-రాకెట్'లో చిక్కుకునేలా చేస్తున్నారు.టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషా సాక్ష్యాధారాలతో ఈ మోసాలను గుట్టురట్టు చేసి, ప్రభుత్వానికి రిపోర్ట్ సమర్పించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా, ఈ దందా ఇంకా యధేచ్ఛగా కొనసాగుతూనే ఉంది.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)






## వాట్సాప్ గ్రూపుల ద్వారా మోసాలు



యూరప్, రష్యా దేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నమ్మించి, వాట్సాప్ గ్రూపుల ద్వారా నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని మోసగాళ్లు కొత్త తరహా వంచనలకు పాల్పడుతున్నారు.'విదేశాల్లో సులభంగా ఉద్యోగం'..'వీసా గ్యారంటీ, తక్కువ ఖర్చుతో యూరప్ అవకాశం' వంటి ఆకర్షణీయ ప్రకటనలతో గ్రూపుల్లో పోస్టులు పెడుతున్నారు. మొదట ఉచిత సమాచారం ఇస్తున్నట్లు నటించి, తర్వాత రిజిస్ట్రేషన్ ఫీజు, డాక్యుమెంటేషన్ ఛార్జీలు అంటూ వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అధికారిక రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలకు సంబంధం లేకుండా, నకిలీ ఐడీలు, విదేశీ జెండాలతో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో ఇలాంటి మోసాలు పెరుగుతున్నాయి.

## అక్రమ ఏజెన్సీల ఆగడాలు

జగిత్యాల జిల్లాలో సరైన ప్రభుత్వ లైసెన్సులు లేకుండా ట్రావెల్స్ ఏజెన్సీలు తెరిచి, యూరప్ దేశాలకు ఉద్యోగాలు ఇస్తామని ప్రచారం చేస్తున్నారు. జర్మనీ, ఇటలీ, పోలాండ్, ఫ్రాన్స్ వంటి దేశాలకు పంపిస్తామని ఆకర్షణీయమైన షెడ్యూల్స్, సోషల్ మీడియా ప్రకటనలతో యువతను ఆకర్షిస్తున్నారు. అయితే, చాలా ఏజెన్సీలకు జీఎస్టీ నమోదు, షాప్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ లైసెన్స్ లేవు. ఫేక్ ఆఫర్ లెటర్లు, వీసా హామీలతో డబ్బులు వసూలు చేసి, తర్వాత ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి పారిపోతున్నారు. ఇప్పటికే కొంతమంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కొన్ని కార్యాలయాలు మూసివేయబడ్డాయి.



- మానవ అక్రమ రవాణా రాకెట్ గుట్టురట్టు: డాక్టర్ షేక్ చాంద్ పాషా వెల్లడి
- విసిట్ వీసాలపై పేద దేశాలకు పంపి మోసం, బాధితుల ఆవేదన

## రష్యా-యూరప్ పేరుతో దోపిడీ

రష్యా, యూరప్ దేశాల్లో నెలకు 60 నుంచి 70 వేల రూపాయల జీతంతో ఉద్యోగాలు ఉన్నాయని ప్రచారం చేస్తూ మోసగాళ్లు యువతను వలలోకి లాగుతున్నారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆకర్షణీయ ప్రకటనలు పెట్టి, చివరికి జీవితాలనే తాకట్టు పెట్టే స్థాయిలో దోపిడీ చేస్తున్నారు. వాస్తవానికి ఉద్యోగ పర్మిట్ వీసా లేకుండా, కేవలం విజిట్ వీసాపై విదేశాలకు పంపిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.'పర్మిట్ అక్కడే వస్తుంది' అని నమ్మించి పంపించిన తర్వాత, అక్రమంగా పని చేయించడంతో పాటు ఎప్పుడైనా అరెస్టు లేదా డిపోర్టేషన్ ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. ఇంకా దారుణం ఏమిటంటే.? పర్మిట్ వీసా ఉన్నా వెళ్లిన తర్వాత 30 వేల రూపాయల జీతానికే పనిచేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఎదురు ప్రశ్నిస్తే ఉద్యోగం తీసేయడం, ముందుగా చెప్పిన 70 వేల జీతం మాట మరిచి, అక్కడికి బెదిరింపులకు పాల్పడడం జరుగుతోందని సమాచారం. ఈ మోసాల కోసం ఒక్కో వ్యక్తి నుంచి వెళ్లే ఖర్చుల పేరుతో 3 నుంచి 4 లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. అప్పులు చేసి వెళ్లిన యువత విదేశాల్లో చిక్కుకుపోయి, కుటుంబాలు ఇక్కడ ఆందోళనలో మునిగిపోతున్నాయి.




## మానవ అక్రమ రవాణా రాకెట్ గుట్టురట్టు


# సాక్ష్యాధారాలతో వెలుగులోకి..

యూరప్ దేశాల్లో అధిక జీతం ఉంటుందని అమాయకులను నమ్మించి, విజిట్ వీసాలపై ఆఫ్రికా దేశాలకు పంపించి మోసం చేసిన యూరప్ ఏజెంట్ల మోసాల గుట్టు రట్టు అయింది. నిన్న, మొన్నటి వరకు గల్ఫ్ దేశాలకు విజిట్ వీసా, ట్రాన్సిట్ వీసాలతో వందలాది మందిని మోసం చేసిన కొందరు ఇప్పుడు యూరప్ పేరిట కొత్త పంథా ఎంచుకున్నారు. యూరప్ వెళ్లాలనుకునే అమాయకులకు లక్షల్లో జీతాలు ఉంటాయని మాయ మాటలు చెప్పి అక్రమంగా, కూడు, గుడ్డ లేని పేద ఆఫ్రికా దేశాల్లో విడిచిపెడుతున్నారు. ఇందుకు బీహార్, నేపాల్ వయా పాకిస్తాన్ వాళ్ళు ఒక సిండికేట్ గా మారి, డూప్లికేట్ డాక్యుమెంట్లు సృష్టించి, ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్, ఆర్మేనియా, ఇథియోపియా వంటి పేద దేశాలలో వదిలి పెడుతున్నారు. మంచిర్యాల జిల్లా బుట్టా పూర్ కు చెందిన కొక్కిరికల్ల గంగాధర్ ను, మెట్ పల్లికి చెందిన ఒక ఏజెంట్ ఉజ్బెకిస్తాన్ లో మంచి కంపెనీలో వీసాలు ఉన్నాయని నెలకు 500 యూఎస్ డాలర్స్ జీతం అన్నం ఫ్రీ అని నమ్మించి, అతని వద్ద రూ.2,20,000 తీసుకొని, అతన్ని ఉజ్బెకిస్తాన్ కు ఢిల్లీ నుండి ఒక నెల విసిట్ వీసా పై ఒక చిన్న కంపెనీలో దించారు. గంగాధర్ ను కంపెనీ లో అక్కడి జీతం ఆడిగితే, మీ ఏజెంట్లకు నేను డబ్బులు ఇచ్చి తెప్పించుకున్నాను అని, డబ్బులు ముట్టిన తర్వాత మళ్ళీ వీసా డబ్బులు చెల్లించిన తర్వాత నెలకు కొంత మొత్తం చెల్లిస్తామని మేనేజర్ చెప్పడంతో గంగాధర్ ఖంగుతిన్నాడు. గంగాధర్ విసిట్ వీసా నెల రోజుల గడువు ముగియడంతో అక్కడి కంపెనీ మేనేజర్ దేశం నుండి బయటకు పంపి 6 నెలలు బిజినెస్ వీసా వేశారు. ఇప్పుడు ఈ ఖర్చులు మొత్తం గంగాధర్ జీతం నుండి కట్ చేసుకుంటున్నారు. నన్ను ఇంటికి పంపమని మేనేజర్ ను వేడుకుంటే 800 యూ ఎస్ డాలర్లు చెల్లించి వెళ్ళిపొమ్మంటున్నాడు. ఈ విషయం గంగాధర్ తన భార్యకు చెప్పడం తో ఆమె హైదరాబాద్ ప్రజావాణి చైర్మన్ చిన్నారెడ్డి మరియు సీఎంఓ ఆఫీస్, ఎన్ ఆర్ ఐ సెల్ లో ఫిర్యాదు చేసారు. అనంతరం న్యాయ సలహాతో ఈ రాకెట్ ఏ విధంగా అమాయకులను మోసం చేస్తుందో కూపీలాగి భారత ప్రభుత్వానికి డిసెంబర్ 18న 7 పేజీల రిపోర్ట్ అందజేశాను అని చాంద్ పాషా తెలిపారు.



## లేబర్ సప్లై పేరుతో ట్రావెల్ ఏజెన్సీల దందా

**సైన్ బోర్డులు ఒకటి, వ్యవహారాలు మరొకటి.**



జగిత్యాలలో కొన్ని ట్రావెల్ ఏజెన్సీలు లేబర్ సప్లై పేరుతో సైన్ బోర్డులు ఏర్పాటు చేసుకుని, లోపల మాత్రం విదేశీ ఉద్యోగాల పేరుతో అక్రమ వ్యవహారాలు సాగిస్తున్నాయి. సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే కార్యకలాపాలు కొనసాగిస్తూ భారీ మొత్తాలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాట్సాప్ గ్రూపుల ద్వారా నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న నకిలీ ట్రావెల్స్ ఆఫీసులు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. విదేశీ ఉద్యోగాలు, వీసా గ్యారంటీ, తక్కువ ఖర్చుతో ఉపాధి అంటూ ఆకర్షణీయ ప్రకటనలు యువతను నమ్మించి లక్షల రూపాయలు దోచుకుంటున్నట్లు సమాచారం. ఈ ట్రావెల్స్ నిర్వాహకులు ముందుగా వాట్సాప్ గ్రూపులు సృష్టించి, అందులో నిరుద్యోగ యువతను చేర్చుకుని 'అప్పుడే అవకాశం'.. 'లిమిటెడ్ సీట్లు' అంటూ ఒత్తిడి చేస్తూ రిజిస్ట్రేషన్ ఫీజు, ప్రాసెసింగ్ ఛార్జీలు, మెడికల్ ఖర్చుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బులు తీసుకున్న అనంతరం ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి కార్యాలయాలు మూసివేసి పరారవుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. చాలా సందర్భాల్లో ఈ ట్రావెల్స్ ఆఫీసులకు ప్రభుత్వ అనుమతి లేదా సరైన లైసెన్సులు లేకపోవడం గమనార్హం. అయినప్పటికీ యువత అవగాహన లేకుండా నమ్మి మోసపోతున్నారు. ఇప్పటికే పలువురు యువకులు తమ కష్టార్జితాన్ని కోల్పోయి తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు.

## నిపుణుల హెచ్చరికలు

అప్రమత్తంగా ఉండాలి యువతని నిపుణులు స్పష్టంగా పేర్కొంటున్నారు. రాతపూర్వక ఉద్యోగ ఒప్పందం, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీలతోనే ముందుకు వెళ్లాలని సూచిస్తున్నారు. విదేశీ ఉద్యోగాల విషయంలో పర్మిట్ వీసా, రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ తప్పనిసరిగా ఉండాలి. అధిక జీతాల హామీలు ఇస్తున్న వారిని నమ్మకూడదు. యువత అప్రమత్తం కాకపోతే, 'విదేశీ ఉద్యోగం' అనే పేరుతో జరుగుతున్న ఈ దోపిడీ మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరికలు వెల్లువెత్తుతున్నాయి. మాయలో పడితే జీవితం ప్రమాదంలో పడుతుందని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి మోసాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగ యువతను కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



# నెట్ కార్బన్ జీరో రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యం

- గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గింపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఒక యూనిట్ విద్యుత్ పొదుపు.. రెండు యూనిట్ల ఉత్పత్తితో సమానం
- ఇంధన పరిరక్షణలో జాతీయ స్థాయిలో ఏపీ అగ్రగామి
- 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో క్లీన్ ఎనర్జీకి పెద్దపీట
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



**నేటి సాక్షి, విజయవాడ:**

ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గించి, రాష్ట్రాన్ని 'నెట్ కార్బన్ జీరో'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఏపీ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ చైర్మన్ కె. విజయానంద్ స్పష్టం చేశారు. కర్బన రహిత రాష్ట్ర సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విజయవాడలోని వివంతా హోటల్‌లో శనివారం జరిగిన 'ఎనర్జీ కన్జర్వేషన్ వీక్' ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025 స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులను ప్రదానం చేశారు. విజయానంద్ మాట్లాడుతూ.. ఇంధన పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ గత నాలుగేళ్లుగా జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలుస్తోందని, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2015 హుదూద్ తుఫాన్ తర్వాత విశాఖలో వీధి దీపాలను ఎల్ఈడీగా మార్చడం వల్ల 45% విద్యుత్ ఆదా అయిందని, వీటి పర్యవేక్షణకు బాక్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. 2 కోట్లకు పైగా గృహాలకు ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేయడం ద్వారా 30% విద్యుత్ ఆదా సాధ్యమైందన్నారు. మున్సిపల్ చట్టంలో మార్పులు తెచ్చి, కొత్త భవనాలకు ఎనర్జీ ఎఫీషియంట్ పరికరాల వాడకాన్ని తప్పనిసరి చేశామని, ఇప్పటికే 2000-3000 భవనాలను 'గ్రీన్ బిల్డింగ్స్'గా గుర్తించామని తెలిపారు. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో భాగంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తెచ్చామన్నారు. రాబోయే ఐదేళ్లలో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 100 గిగావాట్ల ఉత్పత్తికి అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. పాఠశాల దశ నుంచే విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు 1600 ఎనర్జీ లిటరసీ క్లబ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఏపీ జెన్కో ఎండి, ఏపీఎస్ఈ సీఎం సీఈవో ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ.. డిసెంబర్ 14 నుంచి 20 వరకు జరిగిన ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, రైతులు, పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ఇండస్ట్రీస్, డిస్కంలు, రవాణా శాఖ వంటి అన్ని విభాగాల సమన్వయంతో ఇంధన సామర్థ్య ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ఏపీసీ సీఎండీ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ.. "ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడం అంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లే" అని గుర్తుచేశారు. ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల వ్యవసాయంలో, అనవసర వినియోగం వల్ల గృహాల్లో విద్యుత్ వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన రిమోట్ స్ట్రీట్ లైట్ మానిటరింగ్ విధానాన్ని రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు. అవార్డుల ప్రదానం: కార్యక్రమంలో ఇండస్ట్రీస్, సిమెంట్, ఫార్మా, హోటల్స్, ఆర్టీసీ డిపోలు తదితర విభాగాల్లో ఉత్తమ ఇంధన పొదుపు పాటించిన సంస్థలకు అవార్డులు అందించారు. షార్ట్ వీడియో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ (రూ. 20,000), ద్వితీయ (రూ. 10,000), తృతీయ (రూ. 5,000) నగదు బహుమతులు, కన్సోలేషన్ ప్రైజ్‌లను ప్రదానం చేశారు.

# నేడు పల్స్ పోలియో

- 54 లక్షల మంది చిన్నారులే లక్ష్యం
- ఉండవల్లిలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 38,267 పోలియో బూత్‌లు ఏర్పాటు
- సిద్ధంగా ఉన్న 98.99 లక్షల డోసులు
- మిగిలిన వారికి 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి టీకాలు

**నేటి సాక్షి, అమరావతి:**

పోలియో రహిత సమాజమే లక్ష్యంగా డిసెంబర్ 21న (ఆదివారం) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ సర్వం సిద్ధం చేసింది. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసేందుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి. వీరపాండియన్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కాకినాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 54,07,663 మంది ఐదేళ్ల లోపు పిల్లలకు చుక్కల మందు వేయడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన 98,99,300 డోసులను ఇప్పటికే జిల్లాలకు చేరవేశారు. రాష్ట్రవ్యాప్తంగా 38,267 పోలియో బూత్‌లను ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ కోసం జిల్లాల వారీగా నోడల్ ఆఫీసర్లను నియమించారు. డిసెంబర్ 21న బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేస్తారు. అనివార్య కారణాల వల్ల ఎవరైనా చిన్నారులు మిగిలిపోతే, వారి కోసం 22, 23 తేదీల్లో 76,534 బృందాలు ఇంటింటికీ వెళ్లి టీకాలు వేస్తాయి. టీకా వేసిన వారికి ఇంటిపై 'పీ' అని, వేయని వారికి 'ఎక్స్' అని మార్క్ చేస్తారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, నిర్మానుష ప్రాంతాలు, సంచార జాతుల కోసం ప్రత్యేకంగా 1140 ట్రాన్సిట్ బూత్‌లు, 1854 మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారు. 2014లోనే భారత్ పోలియో రహిత దేశంగా ప్రకటించబడినప్పటికీ, పొరుగున ఉన్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఇంకా వైరస్ ఆనవాళ్లు ఉన్నాయి. మన రాష్ట్రంలో 2008లో చివరి కేసు నమోదైంది. భవిష్యత్తులో ఈ వైరస్ దరిచేరకూడదనే ఉద్దేశంతోనే అదనపు డోస్‌గా ఈ పల్స్ పోలియోను నిర్వహిస్తున్నామని కమిషనర్ తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు చుక్కల మందు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.



# మారుతున్న నేరాలకు తగ్గట్టు నైపుణ్యం పెంచుకోవాలి

- సైబర్ నేరగాళ్లు కనబడని శత్రువులు
- సాంకేతికతపై పట్టు సాధించాలి
- ఎస్పీ దామోదర్
- శిక్షణకు వెళ్తున్న 116 మంది కానిస్టేబుళ్లకు ఎస్పీ దిశానిర్దేశం
- సమాజ రుగ్మతలను తొలగించే వైద్యుల్లా పోలీసులు పనిచేయాలి



**నేటి సాక్షి, విజయనగరం:**

పోలీసు ఉద్యోగం ఇతర శాఖల ఉద్యోగాల వంటిది కాదని, దీనికి అత్యంత క్రమశిక్షణ, అంకితభావం అవసరమని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖకు ఎంపికై, 9 నెలల ప్రాథమిక శిక్షణ కోసం వెళ్తున్న 116 మంది కానిస్టేబుళ్లకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో నేరాల సరళి మారుతోందని, ముఖ్యంగా సైబర్ నేరాలు పోలీసులకు పెద్ద సవాలుగా మారాయన్నారు. సైబర్ నేరగాళ్లు కనబడని శత్రువులని, వారిని ఎదుర్కోవాలంటే సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. శిక్షణలో కంప్యూటర్ నైపుణ్యాలు, చట్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమాజంలో తప్పు చేసిన వారిని శిక్షించడమే కాకుండా, వారిలో మార్పు తెచ్చి సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత పోలీసులదేనని ఎస్పీ అన్నారు. సమాజానికి పట్టిన జబ్బును నయం చేసే డాక్టర్‌లా పోలీసులు పనిచేయాలని హితవు పలికారు. కానిస్టేబుల్‌గా చేరామని నిరాశ పడొద్దని, క్రమశిక్షణతో పనిచేస్తే ఎస్పీ స్థాయి వరకు ఎదిగే అవకాశం ఉంటుందని ధైర్యం చెప్పారు. జిల్లా నుంచి ఎంపికైన వారిలో 38 మంది మహిళా కానిస్టేబుళ్లు ఒంగోలు శిక్షణ కేంద్రానికి, 78 మంది పురుష కానిస్టేబుళ్లు చిత్తూరు శిక్షణ కేంద్రానికి వెళ్తున్నట్లు ఎస్పీ తెలిపారు. శిక్షణలో వచ్చే అవరోధాలను అధిగమించి, జిల్లాకు, తల్లిదండ్రులకూ మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిఓ ఏఓ పి.శ్రీనివాసరావు, సిఐలు లీలారావు, కాంతారావు, ఆర్ఐలు గోపాల నాయుడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ప్రగతికి మెట్టు

**విద్యార్థులకు 'ముస్తాబు'**
**అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి**
**ఐటీడీఏ పీవో రాము నాయక్**

**నేటి సాక్షి, పాలకుంట:**

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోగలరని, తద్వారా చదువులో రాణించగలరని కె.ఆర్.పురం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో) రాము నాయక్ అన్నారు. శుక్రవారం పాలకుంటలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన 'ముస్తాబు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతను పెంపొందించేందుకు, వారిని నిరంతరం పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ముస్తాబు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పరిశుభ్రత లోపం వల్ల ఏ ఒక్క విద్యార్థి అనారోగ్యం బారిన పడకూడదన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. విద్యార్థులు గోళ్లు, జుట్టు, పాఠశాల యూనిఫామ్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల దినచర్యను పర్యవేక్షిస్తూ, వారిలో క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలని ఆదేశించారు. అనంతరం ఎన్.ఆర్.పాలెంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయుల క్వార్టర్స్ పనులను పీవో పరిశీలించారు. అలాగే బుట్టాయగూడెం మండలం దోరమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్మిస్తున్న 'బర్త్ వెయిటింగ్ హాల్' పనులను తనిఖీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన విద్యా, ఆరోగ్య మౌలిక సదుపాయాల పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ డి.ఇ.ఇ. ఎం.శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఇంటికెళ్లే వారికి గుడ్ న్యూస్

**600 ప్రత్యేక రైళ్లు.. ఇప్పటికే 124 రైళ్లు ప్రారంభం**
**రద్దీని బట్టి మరిన్ని..: దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ వెల్లడి**



**నేటి సాక్షి, సికింద్రాబాద్:**

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు.. తెలుగు రాష్ట్రాల ప్రజలు సొంతూళ్లకు పయనమవుతారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ జిల్లాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు దక్షిణ మధ్య రైల్వే భారీ ఏర్పాట్లు చేసింది. ఈసారి సంక్రాంతికి ఏకంగా 600 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ ప్రకటించారు. ఎక్కువ శాతం ప్రయాణికులు సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణానికే మొగ్గు చూపుతారు. దీంతో రెగ్యులర్ రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ భారీగా ఉంటుంది. దీనిని తగ్గించేందుకు ఇప్పటికే 124 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నామని శ్రీధర్ తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి దశలవారీగా మిగిలిన ప్రత్యేక రైళ్లను కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కాకినాడ వంటి ప్రధాన మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్లు చేసుకోవాలని ఆయన సూచించారు.

# గోపాలపురంలో వైసీపీకి షాక్

**50 మంది మూకుమ్మడి రాజీనామా**

**నేటి సాక్షి, కాకినాడ:**

తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.. గోపాలపురం మండలానికి చెందిన సుమారు 50 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ఒకేసారి మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేశారు. గోపాలపురం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఎప్పటి నుంచో విభేదాలు నడుస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం, నియోజవర్గ ఇన్‌చార్జ్ ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకున్నారు. దీంతో ఆ ఇష్యూ కాస్తా చిలికిచిలికి గాలి వానగా మారింది. పార్టీ నాయకులు.. మండల స్థాయి నేతలను, గ్రామ స్థాయిలో ఉన్న నాయకులను పట్టించుకోవడంలేదని అలక వహించారు. ఈ క్రమంలోనే వైసీపీ నాయకులు మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో మాజీ శాఫ్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, గోపాలపురం వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు వారా సంగీత, పంచాయతీ ఉప సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి, గోపాలపురం గ్రామ సచివాలయ కన్వీనర్ ముద్దన మురళి, 50 మంది నాయకులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వీరంతా రానున్న రెండు రోజుల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే వీరంతా గోపాలపురం ఎమ్మెల్యేతో మాట్లాడి ఆయన సమక్షంలో పార్టీలో చేరేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. కాగా పంచాయతీ ఎన్నికలు 2026 మార్చి తర్వాత జరగనున్న నేపథ్యంలో గోపాలపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇది భారీ షాక్ అని చెప్పవచ్చు.

# ముస్తాబు కార్యక్రమం శుభపరిణామం

**మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**నేటి సాక్షి, అమరావతి:** 'ముస్తాబు' కార్యక్రమం రాష్ట్రమంతటా ఆచరణలోకి రావడం శుభపరిణామమని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉన్నతంగా తీర్చిదద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పర్యవేక్షణ ప్రధాన అజెండాగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. దీని అమలు.. సీఎం చంద్రబాబు ముందు చూపు, లోకేశ్ పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాల బాగుకు వినూత్న కార్యక్రమాలు ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. రంగుల పిచ్చితో 'నాడు-నేడు' అంటూ వైకాపా హయాంలో జగన్ విద్యావ్యవస్థను సైతం దోపిడీ చేశారని మండిపడ్డారు. ఆయన ఇప్పటికైనా కళ్లు తెరిచి చూస్తే నిజమైన 'నాడు-నేడు' ఏంటో అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వ, ఎయిడెడ్ , ప్రైవేటు, గురుకులాలు, వసతి గృహాలు, కళాశాలలు, అంగన్వాడీల్లో ముస్తాబు కార్యక్రమం అమలవుతోందని మంత్రి వివరించారు.



# చరిత్ర సృష్టించిన హార్దిక్ పాండ్యా

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులతో పాటు 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. మరే భారత ఆటగాడు కూడా కనీసం 1000 పరుగులు, 100 వికెట్లు తీయలేదు. సౌతాఫ్రికాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆఖరి టీ20లో హార్దిక్ పాండ్యా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన సంగతి తెలిసిందే. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన హార్దిక్.. తొలి 7 బంతుల్లోనే 31 పరుగులు చేశాడు. 16 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకొని భారత్ తరఫున అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ సిరీస్‌లోనే 100 వికెట్లు మైలురాయి అందుకున్న హార్దిక్ పాండ్యా.. టీ20ల్లో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన తొలి పేస్ ఆల్‌రౌండర్‌గా చరిత్రకెక్కాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన ఐదో ప్లేయర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో బంగ్లాదేశ్ స్పిన్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ 149 వికెట్లు, 2551 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నారు. మలేసియా స్పిన్ ఆల్‌రౌండర్ వీరణ్‌దీప్ సింగ్ 109 వికెట్లతో పాటు 3180 పరుగులు చేయగా.. అఫ్గానిస్థాన్ స్పిన్‌ఆల్‌రౌండర్ మహమ్మద్ నబీ 2147 పరుగులతో పాటు 104 వికెట్లు తీసాడు. జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా 102 వికెట్లతో పాటు 2883 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా 101 వికెట్లతో 2002 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోర్ చేసింది. తిలక్ వర్మ(42 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 73), హార్దిక్ పాండ్యా(25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 63) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. సౌతాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బోష్ రెండు వికెట్లు తీయగా.. ఓట్నీల్ బార్ట్‌మన్, జార్జ్ లిండే తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 201 పరుగులే చేసి ఓటమిపాలైంది. క్వింటన్ డికాక్(35 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 65) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. డెవాల్డ్ బ్రెవిస్(17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(4/53) నాలుగు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించగా.. అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ తీసాడు. జస్‌ప్రీత్ బుమ్రా(2/17) రెండు వికెట్లు పడగొట్టాడు.

# గౌతమ్ జట్టు మేనేజర్‌గా వ్యవహరించాలి

## భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్



టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇటీవల కాలంలో అనేక విమర్శలకు గురవుతున్నాడు. ఏడాది కాలంలోనే స్వదేశంలో వరుసగా జరిగిన రెండు టెస్టు సిరీస్‌లు క్లీన్ స్వీప్ అవ్వడంతో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. జట్టులో గంభీర్ ఫేవరెటిజం చూపిస్తున్నాడన్న ప్రచారమూ జరుగుతోంది. ఈ క్రమంలో భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ తాజాగా గంభీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. గంభీర్ కోచ్ కాదని, అతడు భారత జట్టు మేనేజర్ అని అన్నాడు. రీసెంట్‌గా కోల్‌కతాలో జరిగిన 'ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలు' కార్యక్రమంలో కపిల్ దేవ్ పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లోనే కపిల్ ఈ వ్యాఖ్యలు చేశాడు. మోడ్రన్ క్రికెట్‌లో, ప్లేయర్లను మేనేజ్ చేయడమే హెడ్ కోచ్ పాత్ర అని, అంతేకానీ నేరుగా వాళ్లను కోచింగ్ చేయడం కాదని కపిల్ అన్నాడు. 'ఈ రోజుల్లో కోచ్ అనే పదం కామన్ అయిపోయింది. కానీ గౌతమ్ గంభీర్ కోచ్‌గా కాదు, జట్టుగా మేనేజర్‌గా వ్యవహరించాలి. స్కూల్, కాలేజీలో బోధించేవారిని కోచ్ అనాలి. వాళ్లే నిజమైన కోచ్‌లు. అదే అంతర్జాతీయ స్థాయిలో అందరూ నిపుణులే. అలాంటిది లెగ్- స్పిన్నర్ లేదా వికెట్ కీపర్‌కు ఒక హెడ్ కోచ్ ఆట ఎలా నేర్పించగలడు అందుకే వాళ్లను సరిగ్గా మేనేజ్ చేయడమే ఇక్కడ గంభీర్ పని. జట్టులోని ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపడమే ఒక మేనేజర్ లేదా కెప్టెన్ బాధ్యత. ఫామ్‌లో లేని ఆటగాళ్లకు అండగా ఉండాలి. నేనైతే సెంచరీలు సాధించే ప్లేయర్లతో డిన్నర్ చేయడం కంటే, ఫామ్‌లో లేని ఆటగాళ్లతో ఎక్కువ సమయం గడిపేందుకు ప్రాధాన్యం ఇస్తాను. ఇక్కడ వ్యక్తిగత ప్రదర్శన ముఖ్యం కాదు, జట్టును ఒకతాటిపైకి తీసుకురావడం ముఖ్యం' అని అన్నాడు. అలాగే చాలా మంది పాతకాలపు క్రికెటర్లు ఆధునిక క్రికెట్‌కు అనుగుణంగా మారలేదనే వాదనలను కపిల్ దేవ్ తోసిపుచ్చాడు. ఈ జనరేషన్‌లో సునీల్ గావస్కర్ క్రికెట్ ఆడి ఉంటే, అత్యుత్తమ టీ20 బ్యాటర్ అయ్యేవాడని చెప్పాడు. ఈ సందర్భంగా కోల్‌కతా క్రికెట్ సంస్కృతిని 1983 వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్ ప్రశంసించాడు.

# ఇషాన్ కిషన్, రింకూసింగ్‌ల రీఎంట్రీ



### శుభ్‌మన్ గిల్, జితేష్ శర్మలకు నిరాశ

### న్యూజిలాండ్ తో టి20 సిరీస్‌కు జట్టు ఎంపిక..

### జనవరి 21న ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం

### 2026 టీ20 వరల్డ్ కప్ కూ ఇదే జట్టు



వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో ఆడబోయే 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టులో వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కలేదు. అయితే వికెట్ కీపర్ ఇషాన్ కిషన్, బ్యాటర్ రింకూ సింగ్‌లకు అవకాశం వరించింది. అలాగే, జితేష్ శర్మకు సైతం ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు. గిల్, జితేష్ స్థానంలో రింకూ సింగ్, ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నారు.. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్ జనవరి 21 న ప్రారంభం కానుంది. జనవరి 31తో చివరి టీ20 జరుగుతుంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన జట్టు 2026 టీ20 వరల్డ్ కప్ ఆడుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. జితేష్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ను టీ20 వరల్డ్ కప్ జట్టు నుంచి తొలగించారు. వారికి బీసీసీఐ అవకాశం ఇవ్వలేదు. 2026 టీ20 వరల్డ్ కప్, న్యూజిలాండ్‌తో టీ20ల సిరీస్‌కు నలుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు వికెట్ కీపర్లు, ఇద్దరు స్పిన్ ఆల్ రౌండర్లు, ఇద్దరు పేస్ బౌలర్ ఆల్ రౌండర్లు, ముగ్గురు పేస్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్లను బీసీసీఐ ఎంపిక చేసింది. 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్నాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆల్ రౌండర్లు, స్పెషలిస్ట్ బ్యాటర్లు, వికెట్ కీపర్ బ్యాటర్లు, స్పిన్నర్లు, పేసర్లు కలిపి మెంత్తం 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. న్యూజిలాండ్ టీ20 సిరీస్‌తో పాటు టీ20 వరల్డ్ కప్ జట్టులో ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇషాన్ కిషన్ జార?ండ్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. కిషన్ 500కు పైగా పరుగులు చేశాడు. జితేష్ శర్మ స్థానంలో ఇషాన్ కిషన్ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అలాగే, రింకూ సింగ్ కూడా జట్టులోకి రాబోతున్నాడు. రింకూ దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భారత జట్టులో లేడు. ఫామ్ లేమితో సతమతం అవుతున్న స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను కివీస్‌తో భారత టీ20 జట్టు నుంచి, టీ20 వరల్డ్ కప్ జట్టులో ఎంపిక చేయలేదు. కాగా సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ 2026 జరగనుండటంతో రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపాడు. గాయపడ్డ ఆటగాళ్ల స్థానంలో కొత్త ప్లేయర్లను ఎంపిక చేయడం ఇబ్బంది కాదనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం 15 మంది సభ్యులతో కూడిన భారత టీ20 ప్రపంచకప్ జట్టు వివరాలను చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. మెగా టోర్నీలకు జట్టు ప్రకటించినప్పుడు రిజర్వ్ ప్లేయర్లను కూడా ప్రకటిస్తారు. గాయాలతో జట్టుకు దూరమైన ఆటగాళ్ల స్థానంలో వారిని జట్టులోకి తీసుకుంటారు. అయితే టీ20 ప్రపంచకప్ 2026 టీమ్‌కు రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదు. ఈ విషయంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దేవజిత్ సైకియా వివరణ ఇచ్చాడు. 'ఈ టోర్నీ మన దేశంలోనే జరుగుతోంది కాబట్టి ఎవరైనా ఆటగాళ్లకు బదులుగా ఇతరులను ఎంపిక చేయడంలో మాకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అందుకే ఈ జట్టు కోసం ప్రత్యేకంగా రిజర్వ్ ఆటగాళ్లను ప్రకటించలేదు.'అని దేవజిత్ సైకియా చెప్పుకొచ్చాడు.

**న్యూజిలాండ్‌తో 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టు(టీ20 ప్రపంచకప్ జట్టు):**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా.

**ఇండియా, న్యూజిలాండ్ టీ20 సిరీస్ 2026 షెడ్యూల్**

జనవరి 21 - 1వ టీ20: జామ్తా (రాత్రి 7 గంటలకు)
జనవరి 23 - 2వ టీ20: రాయ్‌పూర్ (రాత్రి 7 గంటలకు)
జనవరి 25 - 3వ టీ20: గౌహతి (రాత్రి 7 గంటలకు)
జనవరి 28 - 4వ టీ20: విశాఖపట్నం (రాత్రి 7 గంటలకు)
జనవరి 31 - 5వ టీ20: తిరువనంతపురం (రాత్రి 7 గంటలకు)



## మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే

# గిల్‌ను తప్పించాం

### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే శుభ్‌మన్ గిల్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. టాపార్డర్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌తో పాటు రింకూ సింగ్ కోసం గిల్‌ను తప్పించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. శుభ్‌మన్ గిల్ పేలవ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదని, అతని క్లాస్ బ్యాటింగ్‌పై తమకు ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఇషాన్ కిషన్, రింకూ సింగ్ కోసం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'శుభ్‌మన్ గిల్ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదు. టీమ్ కాంబినేషన్ కోసమే అతన్ని పక్కనపెట్టాల్సి వచ్చింది. టాపార్డర్‌లో మాకు ఒక వికెట్ కీపర్ కావాల్సి వచ్చింది. అంతే తప్పా శుభ్‌మన్ గిల్ ఫామ్ గురించి కాదు. అతని క్వాలిటీ మీద మాకు ఎలాంటి సందేహాలు లేవు. అతను ఒక అద్భుతమైన ఆటగాడు. మాకు రింకూ సింగ్ అవసరం ఏర్పడింది. అలాగే వాషింగ్టన్ సుందర్‌ను కొనసాగించాలనుకున్నాం. అందుకే రకరకాల కాంబినేషన్లకు అనుగుణంగా ఉండటానికి మేం ఫ్లెక్సిబిలిటీని కోరుకున్నాం. ఆ కారణంతోనే ఈ జట్టును ఎంచుకున్నాం. గిల్ క్లాస్ విషయంలో మాకు ఎలాంటి ప్రశ్నలు, సందేహాలు లేవు'అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. తన పేలవ ఫామ్‌పై స్పందించిన సూర్యకుమార్ యాదవ్.. త్వరలోనే మునపటి సూర్యను చూస్తారని విశ్వాసం వ్యక్తం చేశాడు. 'ఈ గడ్డు కాలం చాలా కాలంగా కొనసాగుతోంది. ఆటగాళ్లందరూ తమ కెరీర్‌లో ఏదో ఒక సమయంలో ఇలాంటి దశను అనుభవిస్తారు. ఈ కఠిన పరిస్థితులను ఎలా అధిగమించాలో నాకు తెలుసు. లోపాలను సరిదిద్దుకోవడానికి నాకు సమయం ఉంది. త్వరలోనే మీరు కచ్చితంగా బ్యాటర్ సూర్యను మళ్లీ చూస్తారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

# అక్షర్ పటేల్‌కు ఊహించని ప్రమోషన్

వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 కోసం టీమిండియాను నేడు అధికారికంగా ప్రకటించారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కూడిన సెలక్షన్ కమిటీ సుదీర్ఘ చర్చల అనంతరం 15 మంది సభ్యుల తుది జట్టును ఖరారు చేసింది. నిన్న అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్యకుమార్ యాదవ్ ఆలస్యంగా రావడంతో ప్రెస్ కాన్ఫరెన్స్ కొంచెం ఆలస్యంగా ప్రారంభమైంది. 2024 ప్రపంచకప్ గెలిచిన జట్టుతో పోలిస్తే ఈసారి టీమిండియాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాల రిటైర్మెంట్ తర్వాత.. దాదాపు ఏడు కొత్త ముఖాలు ఈ మెగా టోర్నీలో కనిపించబోతున్నాయి. యువ ఆటగాళ్లపై నమ్మకంతో పాటు అనుభవజ్ఞుడైన అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించడం విశేషం. ప్రపంచకప్‌తో పాటు వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఇవే జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో యశస్వి జైస్వాల్, రింకూ సింగ్‌ల విషయంలో తీవ్ర చర్చ జరగగా, రింకూను ప్రధాన జట్టులోకి తీసుకుని జైస్వాల్‌ను రిజర్వ్ ప్లేయర్‌గా ఉంచారు. అలాగే ఐపీఎల్‌లో మెరిసిన నితీష్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్‌లను కూడా బ్యాకప్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో స్పిన్ విభాగానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లను సెలెక్టర్లు జట్టులోకి ఆహ్వానించారు.





# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

### ఆనాటి ఘటనలు తలచుకుంటేనే

# భయమేస్తోంది

## నటి రాధికా ఆప్టే సంచలన వ్యాఖ్యలు

బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడించారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడింగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా.. మోర్ ప్యాడింగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది. పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో స్ట్రీమ్ అవుతున్న సందర్భంగా ఈ విషయాలను పంచుకుంది.




# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా



రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా



## 25న వస్తోన్న భారర్ థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
21 డిసెంబర్ 2025


# గాడి తప్పిన పాలన..

**ఏడాదిన్నర పాలనకే కూటమి ప్రభుత్వానికి అర్థమయిపోయిందా..**



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20 :** అన్నమయ్య జిల్లా :- ఏపీ లో కూటమి పాలనకు సరిగ్గా ఏడాదిన్నర పూర్తి చేసుకుంది. 18 నెలల కాలంలో ప్రభుత్వం సాధించిందేది లేదని స్వయంగా సీఎం చంద్రబాబే ఒప్పుకున్న పరిస్థితి ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తోంది. కలెక్టర్ల సమావేశం లో సీఎం చంద్రబాబు ఒప్పేసుకుంటూ ప్రజలు మెచ్చేలా పాలన చేయలేకపోతున్నామంటున్నారు. గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరు పై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అధికారుల పనితీరు కూడా సరిగ్గా లేదని బాహటంగా చెప్పేస్తున్నారు. చంద్రబాబు నిత్యం రకరకాల నివేదికలు తీసుకుంటారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేస్తారు. ప్రభుత్వ చేస్తున్న ప్రతి కార్యక్రమనికి సంబంధించి ఏ సమయంలో ప్రజలు ఎలా రియాక్ట్ అవుతారని బేరీజు వేసుకున్నాకే చంద్రబాబు స్పందన ఉంటుంది. సరిగ్గా ప్రస్తుతం ఇదే కాంటెస్ట్ లో ప్రజలు మెచ్చేలా పాలన లేదని చంద్రబాబు అంటున్నారు. ఎదో ఆషామాషీ వ్యక్తి అంటే ఈ కామెంట్స్ కు పెద్ద ప్రయార్టీ అవసరం లేదు. కానీ సీఎం స్థాయి లో ఉన్న వ్యక్తి ఇలా వ్యాఖ్యాదిస్తున్నారంటే దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. దీంతో పలు వర్గాల్లో ఈ అంశం బాగా చర్చనీయాంశంగా మారింది. ఏడాదిన్నర లో ప్రజలు మెచ్చేలా పాలన లేకపోవడానికి అనేక రకాల కారణాలు కనిపిస్తున్నాయి. అమరావతిపైనే చంద్రబాబు పూర్తిగా ఫోకస్ పెట్టారనే అభిప్రాయాలు ఉన్నాయి. అమరావతి పై పెట్టిన ఫోకస్ వల్ల కావచ్చు. ఒకే ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందేమోననే చర్చ కావచ్చు. సహజంగానే మిగిలిన ప్రాంతాల్లో కొంత అసంతృప్తి ఎక్కువగా ఉంటుంది. ఇది ఒక యాంగిల్ మరో వైపు అమరావతి కి భూములను ఇచ్చిన రైతులు కూడా ఇప్పుడు తీవ్ర అసంతృప్తి లో ఉన్నారు. వేల ఎకరాలు తీసుకొని ప్లాట్లు కేటాయింపు జరగక అనేక రకాల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా కూడా పాలన పై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేల అవినీతి తారాస్థాయికి చేరింది. కూటమి అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి ఎమ్మెల్యే లపై అసంతృప్తి మొదలైంది. సీఎం చంద్రబాబు ఇప్పటికి ఒక పది సందర్భాల్లో ఎమ్మెల్యే ల అవినీతి పై అనేక రకాలుగా వార్నింగ్ ఇచ్చారు. సాండ్. ల్యాండ్, లిక్కర్, రియల్ ఎస్టేట్ బెదిరింపులు ఇలా ఒకటి కాదు. అనేక రకాల మాఫియా ల్లో కొంతమంది ఎమ్మెల్యే లు ఇరుక్కుంటున్నారనే చర్చ బాగా వినిపిస్తోంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు అనేక రకాలుగా చెప్పారు. అయినా కూడా కొంతమంది ఎమ్మెల్యేలలో ఎలాంటి మార్పు లేదు. ఎమ్మెల్యే లకు సామాన్య జనానికి ఉన్న లింక్ తెగిపోయింది. అదే విధంగా కార్యకర్తలు కు ఎమ్మెల్యే ల మధ్య ఉన్న లింక్ తెగిపోయింది. దీంతో సీఎం చంద్రబాబు కు ఈ విషయం అర్థమయ్యి ఎమ్మెల్యే లపై వ్యతిరేకత పెరుగుతోందని గ్రహించారు. అందుకే ఎమ్మెల్యే లు తమ పనితీరు మార్చుకోవాలని పదే పదే చెబుతున్నారు. కొంత మంది ఎమ్మెల్యే లపై వస్తున్న వ్యతిరేకత కూటమి పై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. ఇందుకే సీఎం చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. కానీ ఎమ్మెల్యేలు పద్ధతి మార్చుకోవడం లేదు. దీంతో ఎమ్మెల్యేలపై సీఎంకి కంట్రోల్ లేదనే చెడ్డపేరు తప్పటం లేదు. ఎమ్మెల్యేలు కొంతమంది ఇసుక మాఫియా లో ఇరుక్కుంటున్నారు. ఇది నియోజకవర్గ పరిధిలో తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. సొంత పార్టీ నేతలు కూడా ఇసుక కావాలంటే అనేక రకాల ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఇసుక వ్యవహారం లో కొంతమంది ఎమ్మెల్యే లపై వ్యతిరేకత రోజురోజుకు పెరిగిపోతోంది. ఇకపోతే లిక్కర్ షాపులు, బెల్ట్ షాపులు, మద్యం సిండికేట్ వ్యవహారాల్లో కొంత మంది నేతలు ఎమ్మెల్యే లపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. లిక్కర్ షాపుల్లో జరిగిన వ్యవహారాలు, లెక్కకు మించి బెల్ట్ షాపులు తీవ్ర వ్యతిరేకతను పెంచుతున్నాయి. లిక్కర్ సిండికేట్ తో కొంత మంది ఎమ్మెల్యే లు చేతులు కలిపి మాఫియా లో ఇరుక్కున్నారనే అభిప్రాయం ప్రధానంగా వ్యక్తమవుతోంది. ఇక సర్కారు పరువు తీసిన నకిలీ లిక్కర్ స్కామ్ సంగతి సరేసరి. భూ కబ్జాలు ప్రధాన సమస్య గా మారాయి. భూ కబ్జాల పై గత ప్రభుత్వం పై అనేక విమర్శలు చేసి ఇపుడు స్వయంగా కొంతమంది కూటమి నేతలు భూ కబ్జాలలో ఇరుక్కోవడం హాట్ టాపిక్ గా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర ప్రాంతంలో భూ కబ్జా లు ఎక్కువయ్యాయని వ్యాఖ్యానించడంతో పరిస్థితి మరింత సీరియస్ అయింది. భూ కబ్జా లో పొలిటికల్ జోక్యం ఎక్కువైందని పవన్ వ్యాఖ్యానించడం హాట్ టాపిక్ అయింది. దీంతో స్వయంగా చంద్రబాబు జోక్యం చేసుకుని భూ కబ్జాల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎవర్నీ వదలొద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. భూ కబ్జా లు ఎక్కువ అవుతున్నాయని డిప్యూటీ సీఎం కూడా చెప్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేస్కోవచ్చు. రాష్ట్రంలో గంజాయిని అదుపు చేయలేకపోవడం కూడా పెద్ద మైనస్ అయింది. చాలా ప్రాంతాల్లో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ తీవ్ర అలజడి సృష్టిస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో రాత్రి సమయంలో గంజాయి బ్యాచ్ ఆగడాలు బాగా పెరిగాయి. ఇవన్నీ కూడా ప్రభుత్వం పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దీనికి తోడు క్రైం రేట్ బాగా పెరుగుతోంది. కొన్ని జిల్లాల్లో తగ్గినా కొన్ని జిల్లాల్లో పెరగడం మైనస్ అవుతోంది. నేరం చేస్తే మహిళల పై దాడులు చేస్తే అదే చివరి రోజని సీఎం చంద్రబాబు చెప్పినా కూడా పరిస్థితిలో పెద్దగా మార్పు రాలేదనే అభిప్రాయం ఉంది. ఇదంతా కూడా కూటమి ప్రభుత్వం పై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇక పేకాట క్లబ్‌ల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఏపీ వ్యాప్తంగా పేకాట పరిశ్రమ వైభవంగా వర్ధిల్లుతోంది. చాలా ప్రాంతాల్లో కొంతమంది ఎమ్మెల్యేలు దగ్గరుండి మరీ పేకాట క్లబ్ లు రన్ చేస్తున్నారనే వాదన గట్టిగా వినిపిస్తోంది. పేకాట క్లబ్ లను కొంతమంది పోలీసు అధికారులే సపోర్ట్ చేస్తున్నారని ఇదివరకే చాలా సందర్భాల్లో డిప్యూటీ సీఎం పవన్ విమర్శలు చేసారు. ఒక అధికారి పై చర్యలు తీసుకోవాలని కూడా చెప్పారు. అయితే పవన్ చెప్పినా కూడా సదరు అధికారిపై ఎలాంటి యాక్షన్ లేకపోవటం పరిస్థితికి అద్దం పడుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొన్ని సందర్భాల్లో హోమ్ శాఖ పై విమర్శలు చేసారు. తాజాగా భూ కబ్జా లపై మాట్లాడారు. ఎమ్మెల్యే ల పనితీరు మార్చుకోవాలని గతంలో అన్నారు..ఇవన్నీ కూడా కూటమి ప్రభుత్వం పై విమర్శలకు తావిస్తున్నాయి. ఇప్పుడు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ పోటీపడి పాలనా వైఫల్యంపై మాట్లాడటం వైసీపీకి అందివచ్చిన వరంలా మారింది. మరోవైపు ఏపీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. అప్పులు పెరగడం కూటమి ప్రభుత్వానికి పెద్ద మైనస్ అయింది. ఇప్పటికే రెండున్నర లక్షల కోట్ల రూపాయలకు పైగా అప్పు చేసింది ప్రభుత్వం ఏడాదిన్నర లోనే ఇంత అప్పు చెయ్యడం అది కూడా పెద్దగా ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా అప్పులు చెయ్యడం పై అనేక రకాల విమర్శలు వస్తున్నాయి. వైసీపీ హయాంలో అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని ఇదే కూటమి మండిపడింది. ఇప్పుడు అంతకన్నా ఎక్కువ మోతాదులో అప్పులు చెయ్యడంపై తీవ్ర విమర్శలు గుప్పుమంటున్నాయి. దీంతో ఏం సమాధానం చెప్పలేక కూటమి సర్కారు తలపట్టుకుంటోంది.

ప్రభుత్వ రథసారథులే పాలన గాడి తప్పిందని ఒప్పుకోవటం అందరికీ వింతగానే ఉంది. గాడి తప్పితే అదుపులో పెట్టాల్సిన వారే ఆ పని చేయకుండా కలెక్టర్లకు చెప్పడమేంటనే చర్చ కూడా మొదలైంది. ఇలాంటి వ్యాఖ్యల ద్వారా ఎమ్మెల్యేలను చంద్రబాబు కంట్రోల్ చేయలేకపోతున్నారనే వాదనకు బలం చేకూర్చినట్టవుతోంది. అంతే కాదు కేవలం రాజకీయంగానే కాదు. పాలనాపరంగానూ కూటమి వైఫల్యాలు మూటగట్టుకుందని వాళ్లంతా వాళ్ళే ఒప్పేసుకుంటున్నారు. ఎక్కడైనా అధికార పార్టీ ఎమ్మెల్యేలన్నాక జులుం చెలాయించటం ఎంతోకొంత వెనకేసుకోవాలని చూడటం మామూలే. కానీ ఏపీలో ఈ వ్యవహారం శృతిమించింది. ఏపీలో మట్టి, ఇసుక, లిక్కర్ సిండికేట్లను అధికార పార్టీ ఎమ్మెల్యేలు కనుసైగలోనే నడుస్తున్నాయని వాదన వినిపిస్తోంది. తమకు రోజువారీ మామూలు వచ్చేలాగా కొంత మంది సెట్ చేసుకున్నారని తద్వారా ఎంత అవినీతి జరిగినా లోకల్‌గా రగడ జరగకుండా అతి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కానీ జనంలో పేరుకుంటున్న అసంతృప్తి గురించి సీఎం హెచ్చరించినా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఏపీలో పొలిటికల్ లీడర్ అంటే ఇసుక, మట్టి, మద్యం మాఫియాలో భాగం కావాల్సిందే అన్నంత దుర్మార్గంగా తయారైంది పరిస్థితి. అసలు వీటితో సంబంధం లేని నేత అంటూ ఎవరూ లేరేమో అన్నంతగా దోపిడీ జరుగుతోంది. సగం మంది ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు ఇసుక దోపిడీ చేస్తున్నారు. మరో సగం మంది మట్టిదోపిడీలో బిజీగా ఉన్నారు. ఎవరి ఆదాయ మార్గాలు వారు చూసుకుని సెటిలయ్యారు. ఇక మద్యం వ్యాపారం సంగతి చెప్పక్కర్లేదు. అనుచరుల పేరుతో లిక్కర్ షాపులు తీసుకుని రోజుకింత అని కలెక్షన్లు తీసుకుంటున్నారు. ఇదేదో ఏ ఒక్క పార్టీకో పరిమితమైన వ్యవహారం కాదు. మద్యపాన నిషేధం డిమాండ్ పుట్టుకొచ్చిన రాష్ట్రంలో లిక్కర్ మాఫియా చెలరేగిపోతోంది. కొందరు నేతల రోజువారీ లిక్కర్ కలెక్షన్లు చూస్తే.. వీటితో చిన్న స్థాయి ప్రాజెక్టులు పూర్తిచేయొచ్చంటే అతిశయోక్తి కానే కాదు. పైకి బీద అరుపులు అరిచే చాలా మంది నేతలు రహస్యంగా భారీగా డబ్బు వెనకేసుకుంటున్నారు. చాలామంది ఈ సంగతి సన్నిహితులకు కూడా తెలియకుండా జాగ్రత్తపడుతున్నారు. చివరకు ఇంటెలిజెన్స్ ఆరా తీసినా అంతుచిక్కనంత రహస్యంగా డెన్లు మెయింటైన్ చేస్తున్నారు. ఈ పోకడలతోనే చంద్రాబాబుకి తల ప్రాణం తోకకి వస్తోంది. రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరిగిపోవటానికి అధికార పార్టీ ఎమ్మెల్యేల ఇల్లీగల్ దందాలే కారణమనే నివేదిక రావడంతో ముఖ్యమంత్రి మింగలేక కక్కలేక ఉంటున్నారనే వాదన కూడా లేకపోలేదు.

## హిందువుల మీద జరుగుతున్న దాడులను ఖండించిన భారతి రక్ష సమితి



- **బాంగ్లాదేశ్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులను ఖండించిన భారతి రక్ష సమితి" రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు**

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తైసిల్ లో బాంగ్లాదేశ్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్ దిష్టిబొమ్మ దహనము నిరసన వ్యక్తం చేశారు ఏసిఎస్ రాజు, చిట్ల గంగాధర్ న్యాయవాది,అక్కినపల్లి కాశీనాథ్ మాట్లాడుతూ బాంగ్లాదేశ్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు పరాకాష్ట దీప్ చంద్ దాస్ అనే హిందూ యువకుడి దారుణ హత్య అని పైశాచికంగా హత్య చేయడమే కాక వేలాదిమంది చూస్తుండగా చెట్టుకు ఉరివేసి కాల్చి చంపడం దారుణమైన చర్య అని ఓటు బ్యాంకు రాజకీయాలతో దేశంలో ఉన్న సెక్యులరిస్టులు కుహనా మేధావులు ఈ దాడులను ఖండించకపోవడం శోచనీయమని ప్రపంచంలో ఎక్కడో జరిగే సంఘటనలను ఖండించే మానవ హక్కుల సంఘాలు కూడా స్పందించకపోవడం దారుణమని హిందూ సంఘాలు హిందువులైన ఈ దాడులను ఖండించాలని అన్నారు బాంగ్లాదేశ్ లో హిందువుల మీద హిందూ దేవాలయాల మీద దాడులు యువతులు మహిళల మీద అత్యాచారాలు జరుగుతున్న అక్కడి ప్రభుత్వము స్పందించకపోవడం దారుణమని ఈ విషయంలో భారత ప్రభుత్వమైన తగు చర్యలు తీసుకుని పాకిస్తాన్ నుంచి ఎలా గైతే బంగ్లాదేశ్ ను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేశారో హిందువులకు కూడా బాంగ్లాదేశ్ విభజించి ఒక ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ కొత్తకొండ బాలన్న ఎడమల వెంకటరెడ్డి నరేందుల శ్రీనివాస్ సిరిపురం గంగారాం మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్ రాపర్తి రవి తునికి అంజన్న కొలుగూరి ప్రసాద్ రావు వేముల దేవరాజం బొందుకూరి శ్రీనివాస్ అనుమల భుజంగం మా దాని రత్నాకర్ బాశెట్టి ప్రభాకర్ గాజుల నాగరాజు కె.ఆర్ కృష్ణ గాధాసు భూమన్న పెండెం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో ఊహించని విజయం సాధించిన మహిపాల్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదిలి )**

**చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఎన్నిక పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్ లో మహిపాల్ రెడ్డి విజయం సాధించారు గ్రామములో 10 వార్డ్ సభ్యులు ఉండగా 9 వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి సపోర్టు చేసిన 9 మంది మెంబర్లు విజయం సాధించగా ఒక్క నెంబరు మహిపాల్ రెడ్డి మెంబరు గెలవగా సర్పంచికి వేసే ఓట్లలో క్రాస్ ఓటింగ్ జరగదా ? మైపాల్ రెడ్డి విజయం సాధించారు నువ్వు గెలిపించిన ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని నాపైన పెట్టుకున్న నమ్మకం వమ్ము చేయనని నేను ఇప్పటివరకు కూడా అందరి మనిషి లాగానే మెలిగాను సర్పంచి అయిన సరే ప్రజల యొక్క అవసరాలను బట్టి వారికి గ్రామానికి అన్ని విధాల సేవ చేయడానికి ఎప్పుడూ ముందుంటాను గ్రామాన్ని గ్రామాన్ని అన్ని విధాలా చేవెళ్ల మండలంలో ఎన్నిక పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి గ్రామ ప్రజల సాయంతో ఊళ్లో ఎలాంటి కల్మషం లేకుండా ప్రతి ఒక్కరు తో కలిసిమెలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నా విజయానికి తోడ్పడిన నా గ్రామ ప్రజలకు యువకులకు గ్రామ పెద్దలకు మహిళలకు పేరుపేరునా మహిపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**క్రికెట్ టోర్నీ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**




**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణంలోని పట్టణ ఫొటో , వీడియోగ్రాఫర్స్ డిజిటల్ ఫోటో క్రియేషన్స్, వీడియో మిక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రారంభించారు. క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈసందర్భంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమే అన్నారు. ఓటమి అనేది విజయానికి నాంది అన్నారు. ప్రతీ ఒక్కరూ స్నేహ బావాలను అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలన్నారు. ప్రతీ ఏటా ఇక్కడ క్రీ డలను నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న క్రీడలను అట్టహాసంగా పూర్తి చేయాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జగిత్యాల జిల్లా ఫోటోగ్రాఫర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జగిత్యాల పట్టణ ఫొటో , వీడియోగ్రాఫర్స్ డిజిటల్ ఫోటో క్రియేషన్స్, వీడియో మిక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ, సభ్యులు, పాల్గొన్నారు.

## రఘురామకృష్ణరాజు ను ఆ ఐపీఎస్ వదిలేలా లేడు..

**ఆ పదవి నుంచి తొలగించాలని పరోక్షంగా కూటమి ప్రభుత్వానికి పీవీ సునీల్ కుమార్ విజ్ఞప్తి..**



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20 :** అన్నమయ్య జిల్లా :- సీఐడీ మాజీ చీఫ్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రఘురామకృష్ణరాజును ఆ పదవి నుంచి తొలగించాలని పరోక్షంగా కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన అరెస్ట్ అయితే కూటమి ప్రభుత్వం పరువు పోతుందని ఆ ఐపీఎస్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణరాజుపై ఆయన ఘాటుగా విమర్శలు గుప్పించారు. 420 అంటే “420 రఘురామకృష్ణ రాజు అరెస్ట్ కాబోతున్న సీబీఐ పెట్టిన చీటింగ్ కేసు ఎఫ్ఐఆర్ 945 కోట్లు కాజేసిన గజ దొంగ రఘురామకృష్ణ రాజుతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై కేసులున్నాయి. సిబిఐ కేసులో ఆర్ఆర్ఆర్ కుటుంబ సభ్యుల పేర్లు కూడా ఉన్నాయి. సుప్రీం కోర్టు ఆర్ఆర్ఆర్ ను ఆయన కుటుంబసభ్యులను అరెస్ట్ చేయడానికి మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతి రాజధాని గా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ లో డిప్యుటీ స్పీకర్ హోదా లో రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ అయితే ఆది ఆయనకి కాదు రాష్ట్రం మొత్తానికి తల వంపులే. అమరావతి బ్రాండ్ దెబ్బ తింటుంది. పెట్టుబడి పెట్టేవాళ్ళు వెనక్కి పోతారు. ఇలాంటి గజదొంగ ను చీటర్ ని ఇంత పెద్ద పదవిలో ఎలా ఉంచారనే ప్రశ్న రాదా. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడి తెస్తున్న పెట్టుబడులు వెనక్కి పోవా. ఈ కేసు దర్యాప్తు ముగిసి, కోర్టులో విచారణ పూర్తయి రఘురామకృష్ణ రాజు కు ఉప ముఖ్యమంత్రి పదవి సహా ఏ పదవయినా ఇవ్వండి. అభ్యంతరం లేదని ఐపీఎస్ సంచలన వ్యాఖ్యలు చేశారు..

# అపోలో యూనివర్సిటీలో జాతీయ సదస్సు

- దక్షిణాది రాష్ట్రాల నుంచి హాజరైన హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ నిపుణులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, డిసెంబర్ 20:** ది అపోలో యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం ఒకరోజు జాతీయ స్థాయి హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ సదస్సును విజయవంతంగా నిర్వహించారు. డా. ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి దక్షిణ భారతదేశంలోని నాలుగు రాష్ట్రాల వివిధ యూనివర్సిటీల నుంచి 150 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సును యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజశేఖర్ బెల్లంకొండ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెల్త్‌కేర్ రంగంలో సమర్థవంతమైన నిర్వహణకు డేటా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి నిరంతరం తనను తాను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. యూనివర్సిటీ సిలబస్‌తో పాటు సర్టిఫికేషన్ కోర్సులు కూడా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆసుపత్రుల్లో డిశ్చార్జ్ ఆలస్యం, ఇన్సూరెన్స్ కో%-%ఆర్డినేషన్ లోపాల వల్ల రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమస్యలన్నిటికీ సమర్థవంతమైన హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ద్వారానే పరిష్కారం సాధ్యమని, ఈ దిశగా మేనేజ్‌మెంట్ నిపుణుల పాత్ర ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, 1983లో అపోలో హాస్పిటల్స్ ప్రైవేట్ కార్పొరేట్ హెల్త్‌కేర్ రంగంలో ప్రవేశించినప్పుడు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని తెలిపారు. వాటన్నింటిని అధిగమిస్తూ నేడు అపోలో గ్రూప్ 14 వేల పడకలతో ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ హాస్పిటల్ గ్రూప్‌గా ఎదిగిందన్నారు. క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక ప్రోటాన్ థెరపీ యూనిట్‌ను భారత్‌లో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఘనత అపోలోకే దక్కిందని చెప్పారు. జనరల్ ఎంబిఎకు, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎకు మధ్య తేడా ఉందని, ఈ రంగంలో నైతిక విలువలు కీలకమని వివరించారు. ఏఐ రాబోయే రోజుల్లో వ్యాధిని గుర్తించిన క్షణాల్లోనే దానికి తగిన మందులను సిద్ధం చేసే స్థాయికి వైద్యం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అపోలో నాలెడ్జ్ సీఈఓ శివరామకృష్ణన్ వెంకటేశ్వరన్ వర్చువల్‌గా మాట్లాడుతూ, ఎంబిఎ కెరియర్‌లో ప్రాక్టికల్ అనుభవం, డిబేటింగ్ నైపుణ్యాలు కీలకమని తెలిపారు. విజన్, వ్యూహాలు ఎంత బలంగా ఉన్నా తాజా డేటా లేకపోతే ఫలితం ఉండదని, కాస్ట్ కంట్రోల్, బడ్జెట్, క్యాష్ ఫ్లో మేనేజ్‌మెంట్‌పై స్పష్టత అవసరమన్నారు. డా. ప్రతాప్ సి. రెడ్డి తన 60వ ఏట భారత్‌లో తొలి కార్పొరేట్ హాస్పిటల్‌ను ప్రారంభించారని, హార్ట్ సర్జరీ కోసం విదేశాలకు వెళ్లలేక ఒక యువకుడు మరణించడంతో ఆయనను ఆ సంఘటన కదిలించిందని, దానితోనే దేశంలో కార్పొరేట్ వైద్యానికి పునాది పడిందని గుర్తు చేశారు. నేడు అపోలో గ్రూప్ దేశవ్యాప్తంగా వేలాది ఫార్మసీలు, 74 అత్యున్నత కార్పొరేట్ హాస్పిటల్స్‌ను నిర్వహిస్తూ అగ్రస్థానంలో ఉందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొ. జి.వి.ఆర్.కే. ఆచార్యులు మాట్లాడుతూ, హెల్త్‌కేర్ రంగంలో ఇటీవల జరిగిన వేగవంతమైన మార్పులు, మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్స్ ఎదుర్కొంటున్న సవాళ్లపై వివరించారు. అనంతరం హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ప్లేస్‌మెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డా. రామయ్య ఇటుమల్ల కన్వీనర్‌గా నిర్వహించిన ఈ సదస్సులో అతిథులుగా అపోలో నాలెడ్జ్ సిటీ యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్, ప్రొ. డా. ప్రభాకర్, పలువురు డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లోని నూతన ధోరణులు, సవాళ్లు, అవకాశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. విద్యార్థులు, పరిశోధకులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డ్రైనేజీ సమస్య తో కంపుకొడుతున్న తిరుపతి ఆర్టీసీ బస్టాండ్



- తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో డబ్బులు మీకు.. జబ్బులు ప్రజలకా
- ఆర్టీసీ బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి దుర్గా భవాని డిమాండ్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు దిగా లంటే ముక్కు మూసు కోవాల్సిందేనని ఇంటి పేరు కస్తూరి కానీ ఇంట్లో గబ్బిలాల కంపు అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి దుర్గాభవాని సూటిగా ప్రశ్నించారు. శనివారం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో పారిశుధ్య లోపంతో అస్తవ్యస్తంగా ఉన్న బస్టాండ్ పరిసరాలను బాగు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ నాయకత్వంలో ఆర్టీసీ బస్టాండ్ లో ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి దుర్గా భవాని మాట్లాడుతూ తిరుపతి అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం అని చెప్పుకుంటున్న స్మార్ట్ సిటీ అని ప్రకటనలు చేసుకుంటూ ఉన్న తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ తీరు పేరు చూస్తే గొప్ప ఊరు చూస్తే దిబ్బా అనే అనే చందంగా ఉందని తీవ్రంగా విమర్శించారు . తిరుపతికి భక్తులు ప్రయాణికులు రోజుకు 70 వేలకు పైగా వస్తూ పోతూ ఉంటారని ఇలాంటి చోట కనీస మౌలిక వసతులైన బాత్ రూమ్ లో బాత్రూంలో నీళ్లు ఉన్న బాత్రూములు శుభ్రత లేకపోవడం భక్తులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం తీవ్రంగా తప్పుపట్టారు దీనివల్ల భక్తులకు ప్రయాణికులకు అనారోగ్యాలు వస్తే ఎవరు చూసుకుంటారని ప్రశ్నించారు బస్టాండ్లలో సరైన వసతులు కల్పించడానికి ఎందుకు బాధ్యత వహించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. బస్టాండ్ లో ఈ కంపు తీరు మారాలని ఆర్టీసీ యాజమాన్యానికి హితువు పలికారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఏ విమల సిపిఐ జిల్లా కార్యదర్శి ఈ మురళి మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యానికి భక్తులు ప్రయాణికుల ఆరోగ్యం పట్టదని డబ్బులు మీకు జబ్బులు ప్రజలకు కా అని ప్రశ్నించారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో అవసరమైనన్ని సీసీ కెమెరాలు లేకపోవడంతో భక్తులు పట్ల ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు ఆదమరిస్తే బ్యాగులు సెల్ ఫోన్లు దొంగతనాలు విరివిగా జరుగుతున్న అరికట్టే నాధుడే కరువయ్యారని వాపోయారు రోజురోజుకీ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులు పెరుగుతున్న కొద్దీ పారిశుద్ధ కార్మికులను పెంచాల్సింది పోయి తగ్గించడం ఏంటని వారు ప్రశ్నించారు గతంలో 110 మంది ఉన్న పారిశుధ్య కార్మికుల్ని 64 కుదించడంతో బస్టాండు కంపు కంపుగా మారిందని మండిపడ్డారు అదే విధంగా బస్టాండ్లో ప్రయాణికులు ఏది కొందాం అన్నా డబల్ రేట్లు పెట్టాల్సిన పరిస్థితి ఉన్న బాత్రూం కి వెళ్ళాలంటే బోర్డులో ఐదు రూపాయల అని ఉంటుంది కానీ పది రూపాయలు ఇస్తే తప్ప పాస్ పోసుకోవడానికి కూడా దిక్కులేనటువంటి పరిస్థితి తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో దాపరించిందని తక్షణమే ఆర్ టి సి ఆర్ ఎం చొరవ తీసుకొని అవసరమైనన్ని మరుగుదొడ్లతో పాటు మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్టీసీ ఆర్ ఎం జగదీష్ కు పార్టీ నాయకత్వం వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్ ఎం జగదీష్ స్పందిస్తూ మీరిచ్చిన చూపెట్టిన సమస్యలన్నింటినీ త్వరితగతిన దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య , కే రాధాకృష్ణ , జె విశ్వనాథ్ బండి చలపతి, వి ఉదయ్ కుమార్,బి నదియా, వి జయలక్ష్మి, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎన్ డి రవి, ఆర్ బలరాం, కె పద్మనాభ రెడ్డి, మహేంద్ర, ఎం రామకృష్ణ, సాయి కుమార్, చిన్నం కాళయ్య, ప్రవీణ్, హరికృష్ణ, సి రత్నమ్మ, విజయ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి లో బస్సులు ఆపాలని అధికారుల ఆదేశాలు

## నేటి సాక్షి కథనానికి ఆర్టీసీ స్పందన




నేటి సాక్షి

చర్లపల్లి లో ఆర్టీసీ బస్సులు ఆపుతాలేరు!

- రిక్వెస్ట్ బస్ స్టాప్ ఎత్తివేతపై గ్రామస్థుల ఆందోళన
- అధికారిక బస్సు స్టాప్ ఏర్పాటుకు డిమాండ్
- ఎన్నికల కోడ్ తో నిరసన వాయిదా!

**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** రానురాను ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రజలకు అందనంత దూరంగా మారుతోంది. నాడు చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆపబడును అనే పరిస్థితి నుండి నేడు చెయ్యి ఎత్తిన కూడా ఆపలేని పరిస్థితి నెలకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకం మహిళలకు ఉచిత ప్రయాణం అమలుతో ప్రయాణికులు అధికంగా బస్సులను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ...

## హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు

**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం 'చర్లపల్లి లో ఆర్టీసీ బస్సులు ఆపుతాలేరు!' అనే కథనాన్ని ఈనెల 9న నేటి సాక్షి దినపత్రికలో ప్రధాన అంశంగా పేర్కొన్న వార్త కథనానికి స్పందనగా.. బస్సులు ఆపాలని ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ వార్త కథనం సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడం, ఎక్స్ వేదికగా 'టీజీఎస్ఆర్టీసీ' ట్యాగ్ చేసి ట్వీట్ చేయడంతో ఆర్టీసీ డిపో మేనేజర్ జగిత్యాల కు విషయం చేరింది. దీనిపై స్పందించిన ఆర్టీసీ అధికారులు జగిత్యాల–ధర్మారం రూట్ విచారణ చేపట్టిన అనంతరం డిపో మేనేజర్ యధావిధిగా చర్లపల్లి పాత బస్ స్టాప్ లో తప్పకుండా బస్సులు ఆపాలని సంబంధిత డ్రైవర్, కండక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంతో మహిళలు అధికంగా బస్సులలో ప్రయాణిస్తున్నారని, ఒకే గ్రామంలో రెండు, మూడు రిక్వెస్ట్ స్టేజ్ లు ఉండడంతో ఈ పరిస్థితి నెలకొందని ఆమె అన్నారు. అయితే ఈ విషయమై బస్సులు ఆపకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు ధర్నా నిరసనకు సిద్ధమైన ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాయిదా వేసుకోగా ప్రస్తుతం చేపట్టేందుకు సిద్ధమైన వేళ.. నేటి సాక్షి వార్త కథనం సామాజిక మాధ్యమాల ద్వారా సమస్యను తెలుసుకుని స్పందించి ఆర్టీసీ అధికారులు పరిష్కారం చూపడంతో శాంతించిన గ్రామస్తులు, ప్రయాణికులు ఆర్టీసీకి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వెలువడుతున్న నేటి సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.


# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** విజయనగరం జిల్లా , వేపాడ మండలం, నల్లబెల్లి సీయోను ప్రార్ధన మందిరం నందు నిస్సి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్ గొర్లె టైటాస్ అధ్యక్షతన క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేసి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఏ మనిషికైనా ఈ లోకజ్ఞానం వ్యర్థమని దేవుని జ్ఞానమే నిజమైన జ్ఞానమని అటువంటి వారికే దైవ గ్రంథం లోని మర్మాలు అర్థమవుతాయని ,ఆ విధంగా నడుచుకున్న వారికే అత్యున్నత స్థానాన్ని దేవుడు అనుగ్రహించి ఆయన చేతులతో, ఆయన పనికి వాడబడుతారని అన్నారు. ఏసుప్రభు వారు ప్రతి ఒక్కరికి ఆయన ప్రేమని పంచాడని అదేవిధంగా క్రైస్తవులందరూ ప్రతి ఒక్కరికి అటువంటి ప్రేమని పంచాలని అన్నారు. ముఖ్య అతిథి టీవీఎస్ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ మధు ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి వారి పిల్లల్ని ప్రేమగా పెంచాలని ప్రేమగానే వారికి విద్యాబుద్ధులు క్రమశిక్షణ నేర్పించాలని అన్నారు. ఆనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి దైవ సేవకులకు నూతన వస్త్రాలు అందించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ లాజరస్, పాస్టర్ దావీదు, పాస్టర్ డేనియల్ పాల్, పాస్టర్ దేవకుమార్ ,కరుణాకర్ రచన దంపతులు, గ్రేస్ టైటస్, పాస్ట, సంఘ పెద్దలు, యూత్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ కి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ విజ్ఞప్తి**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ఉద్యోగ ఉపాధ్యాయ, జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య సేవలు అందించే వెల్ నెస్ హెల్త్ సెంటర్ ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ కి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంభాల శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేశారు. జనరల్ సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్, న్యూరాలజీ, డెర్మటాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.

# చింతల ఉమారాణి అనిల్ గార్లకు ఘనంగా సన్మానం



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు నూతనంగా సర్పంచ్ గా గెలిచిన చింతల ఉమారాణి అనిల్ గార్లను శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు అల్లూరి శ్రీనాధ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి మరియు గుండ్లపల్లి మాజీ సర్పంచ్ కాల్వ పద్మ కొమురయ్యలు కలిసి ఘనంగా సన్మానం చేశారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
21 డిసెంబర్ 2025



# మేము పీకలేకపోయాం. మీరు వచ్చారుగా వచ్చి పీకండి..!

- మీరు వస్తే పీకించుకోవడానికి సిద్ధమే..!
- తనదైన శైలిలో అంబటి రాంబాబు కౌంటర్..!





**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20 :** అన్నమయ్య జిల్లా :- ఏపీలో రాజకీయ పార్టీల మధ్య సోషల్ మీడియా వార్ ముదురుతోంది. ఇప్పటికే గత వైసీపీ ప్రభుత్వంలో కూటమి పార్టీలను టార్గెట్ చేస్తూ పెట్టిన పోస్టుల చర్చ జరుగుతూనే ఉంది. అదే సమయంలో కూటమి పార్టీలు వైసీపీని టార్గెట్ చేస్తూ పెడుతున్న పోస్టులపై ఆ పార్టీ నేతలు కౌంటర్లు ఇస్తూనే ఉన్నారు. అయితే శనివారం పశ్చిమగోదావరి జిల్లాలో అమరజీవి జలధార పథకం శంఖుస్థాపనకు వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైసీపీపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు అంతే దీటుగా వైసీపీ నేత అంబటి రాంబాబు అంతే ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వంపై పెడుతున్న పోస్టులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్ర విమర్శలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో కానీ, విదేశాల్లో వాగే వాళ్లతో సహా, ఇక్కడ కూర్చుని భవిష్యత్తులో మేం వస్తాం. వచ్చి ఏం చేస్తామంటే వచ్చినప్పుడే (అధికారంలో ఉన్నప్పుడే) ఏమీ పీకలేకపోయారు. ఇప్పుడు ఏం మాట్లాడతారంటూ పవన్ కళ్యాణ్ తనదైన సైజులో రెచ్చిపోయారు. వచ్చినప్పుడే ఏమీ పీకలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడే ఏం పీకలేకపోయారు. ఇప్పుడు మీ బెదిరింపులకు భయపడుతామని అనుకుంటున్నారా. మేము 48గంటల్లో ఒక పొలిటికల్ నిర్ణయం తీసుకుంటే మీరలా మాట్లాడలేరని పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై అంబటి రాంబాబు అదే దీటుగా సమాధానం ఇచ్చారు. వైసీపీ లక్ష్యంగా పవన్ చేసిన ఈ విమర్శలపై ఆ పార్టీ మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. మేము పీకలేకపోయాం, మీరు వచ్చారుగా. వచ్చి పీకండి. మేము సిద్ధంగా ఉన్నాం పీకించుకోడానికి అంటూ అంబటి తనదైన శైలిలో పవన్ పై సెటైర్లు వేశారు. తన కామెంట్స్ కు పవన్ కళ్యాణ్ అకౌంట్ ను కూడా ట్యాగ్ చేశారు. అలాగే పవన్ వైసీపీ టార్గెట్ గా చెప్పిన డైలాగ్స్ వీడియో కూడా జత చేశారు. దీంతో ఈ రెండూ వైరల్ అవుతున్నాయి..

# కొండగట్టు ఆలయ భూములు అంజన్న కే చెందాలి




- విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క్ ప్రముఖ్ రాధాకృష్ణ రెడ్డి డిమాండ్

**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆలయం భూములు ఆంజనేయస్వామికే చెందాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, జగిత్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్ లు అన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ రెడ్డి, పద్మాకర్ లు మాట్లాడుతూ గత కొంత కాలంగా ఫారెస్ట్ అధికారులు దేవాలయ భూములనీ మార్కింగ్ చేశారని, ఆలయ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ దేవాలయం ఈవో అనుమతి లేకుండా భూములు చుట్టూ మార్కింగ్ చేశారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. శనివారం యాగండ్ల లక్ష్మీనారాయణ, ముదిగంటి రాజారెడ్డి, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ లు కొండగట్టు ఆంజనేస్వామి ఆలయం ముందు ఆలయ భూములను రక్షించాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టగా కరీంనగర్ నుండి రాధాకృష్ణ రెడ్డి హాజరయ్యారు. ఆ భూములన్ని దేవాలయానికి చెందాలని, అదేవిధంగా కొండ చుట్టూ గిరి ప్రదర్శన చేసే భక్తులపై కొంతమంది హేళన చేయడం క్షమించారానిదన్నారు. హిందువులను హేళన చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ రెడ్డి అధికారులను కోరారు. అనుమతి లేకుండా హద్దులు పెట్టినటువంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఏవైతే ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేసిన భూములు దేవాలయాలకు చెందే విధంగా చూడాలన్నారు. అలా చేయకపోతే ఈ దీక్షను రాష్ట్రవ్యాప్తంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దిక్కు లేకుండా చేశావు. ఇక మాకు దిక్కెవరు..





- కుటుంబ సభ్యుల రోదనలతో కాటికి సాగనంపు..
- కుమార్తె వివాహ పెళ్లి పత్రికలు పంచి స్వగ్రామానికి తిరిగి వస్తూ మృత్యువాత..
- పది రోజుల్లో పెళ్లి అంతలోనే తిరిగిరాని లోకాలకు..
- నిరుపేద కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కూటమి ప్రభుత్వానికి గ్రామస్తుల వేడుకోలు..

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20 :** అన్నమయ్య జిల్లా :- కన్న కూతురు పెళ్లి కళ్లారా చూడాలనుకున్నాడు. కూతురుని, అల్లుడిని చూసి ఎంతో మురిసిపోవాలనుకున్నాడు. తన చేతులతో దీవించాలని ఎంతో కలగన్నాడు. ఇవన్నీ ఏవి నెరవేరలేదు. కూతురి వివాహ పత్రికలు పంచేందుకు పొద్దుగాకనే వెళ్ళాడు. బంధువులను మిత్రులను కలిసి కూతురు పెళ్లికి అందరూ రావాలని పెళ్లి పత్రిక అందించి వారితో సరదాగా గడిపాడు. అందరికీ వీడ్కోలు చెబుతూ ద్విచక్ర వాహనంలో ఇక ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. మార్గమధ్యంలో మృత్యువు వెంటాడింది. శుక్రవారం రాత్రి సమయంలో చోటు చేసుకున్న విషాద గాథ. కుటుంబ సభ్యులను పట్టరాని రోధనకు గురిచేసింది. ఆయన మృతి గ్రామంలోని అందరినీ కదిలించింది. ములకలచెరువు నుండి స్వగ్రామమైన మద్దయ్యగారిపల్లి కు ద్విచక్ర వాహనంలో వస్తుండగా మార్గమధ్యంలో నాయుని చెరువుపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖాసీం 38 అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు తెలిపిన కథనం మేరకు మద్దయ్యగారి పల్లి గ్రామానికి చెందిన ఖాసీం వల్లి అనే వ్యక్తి కుమార్తె వివాహానికని బంధువులందరికీ వివాహ పత్రికలు పంచి తిరిగి వెళ్తుండగా నాయుని చెరువుపల్లి క్రాస్ వద్దకు చేరుకోగానే టెంపోను తప్పించు పోయే క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు బి. కొత్తకోట మండల కేంద్రమైన బుచ్చి రెడ్డి గారి పల్లి నారాయణస్వామి 55 అనే వ్యక్తిని ఢీకొట్టాడు. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఖాసీం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక్క ద్విచక్ర వాహనదారుడు నారాయణస్వామిని ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం మదనపల్లి ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. మృతుడు ఖాసీం కు భార్య షంషాద్, ఇద్దరు కుమార్తెలు అఫ్రిన్, అమ్మాజాన్ ఒక కుమారుడు ఆసిఫ్ కలరు. ఈయన మృతి తెలుసుకున్న వెంటనే గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జనవరి 2, 3 కుమార్తె వివాహం పెట్టుకున్నారని అంతలోనే ఇంటికి పెద్ద దిక్కు లేకుండా పోయాడని గ్రామస్తులంతా కన్నీటి పర్యంతమయ్యారు. ఇక కుటుంబ సభ్యులు రోదనలతో అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించాయి. దిక్కు లేకుండా చేశావు. ఇక మాకు దిక్కెవరంటూ గుండెలు బాదుకుంటూ రోదించారు. పోస్టుమార్టం కొరకు ఎస్ ఐ నరసింహుడు 108 వాహనంలో మదనపల్లి కు పంపించి కేసు నమోదు చేశారు. గ్రామస్తులంతా అర్థిస్తూ రెక్కాడితే డొక్కాడని కుటుంబమని కూలినాలి చేసుకుంటూ కొద్దిపాటి గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉండటానికి సరైన గూడు కూడా లేదు. ఉన్నదాంట్లో కుమార్తె పెళ్లి చేయాలనుకున్నాడు. కానీ రోడ్డు ప్రమాదంలో మృతి చెంది కుటుంబాన్ని నడిరోడ్డుపై వదిలేశాడు. ఈ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని వీరికి సహకారం అందివ్వాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. శనివారం ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో ఖాసీం అంత్యక్రియలు జరిగాయి.

# త్రీజీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి నేడు త్రీజీ ఏర్పాటు

**నేటి సాక్షి**
**కథనానికి స్పందన**



**నేటి సాక్షి (బుర్ర అంజయ్య గౌడ్ ):** భారత సంచార నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్ ) గన్నేరువరం లో గత నెల 15వ తేదీ నాడు కరీంనగర్ డీజీఎం పొన్నం అజయ్ కుమార్ గౌడ్ డి ఈ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకుపోగా 15 రోజుల్లో త్రీజీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి నేడు 3g ఏర్పాటు అధికారులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు

# కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 20 :** చౌడేపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలోని పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఎంపీడీవో లీలా మాధవి ప్రిన్సిపల్ జయప్రకాశ్లు ఆవరణంలో పలు మొక్కలను నాటారు అనంతరం శుభ్రత పరిశుభ్రత పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి బాలాజీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్లకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

బాపట్ల పట్టణ ఏఈ సాయి శ్రీనివాస్



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** పట్టణంలోని విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరూ తమ విద్యుత్ మీటర్లకు ఆధార్ నంబర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బాపట్ల పట్టణ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) సాయి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ కనెక్షన్లకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వినియోగదారులు తమ ఆధార్ నంబర్లను అందించి అనుసంధాన ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. ఒకవేళ గృహ యజమానులు తమ ఇళ్లను అద్దెకు ఇచ్చినట్లయితే, ఇంట్లో ఉంటున్న అద్దెదారులకు తమ ఆధార్ కార్డు వివరాలను అందించి, విద్యుత్ సిబ్బందికి సహకరించేలా చూడాలని కోరారు. దీనివల్ల అనుసంధాన ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉన్నా లేదా అదనపు సమాచారం కావాలన్నా బాపట్ల పట్టణ విద్యుత్ శాఖ ఏఈ సాయి శ్రీనివాస్ ని నేరుగా ఫోన్ నెంబర్: 9440812314, సంప్రదించవచ్చు అన్నారు.. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ విద్యుత్ కనెక్షన్లకు ఆధార్ అనుసంధానాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఏఈ సాయి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ లక్ష్మీ గ్రూప్స్ ఆధ్వర్యంలో అన్నా గౌరీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

సూపర్ సక్సెస్.... ప్రసాద్ - మొదటి మెడికల్ క్యాంపు 200 మంది...




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం :** మండలంలోని పచ్చికాపలం లో ఉన్న శ్రీ లక్ష్మీ గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నా గౌరీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం సూపర్ సక్సెస్ అయిందని లక్ష్మీ గ్రూప్స్ అధినేత ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మీ గ్రూప్స్ అధినేత ప్రసాద్ మాట్లాడుతూ నేను వ్యాపారం రంగంలో వచ్చిన కొంత ఆదాయంతో పేద ప్రజలకు సేవ చేయాలనే సేవా దృక్పథంతో మొదటిసారిగా వెదురు కుప్పం మండలం ఆళ్లమడుగు వినాయక స్వామి గుడి వద్ద మొదటి మెడికల్ క్యాంపు నిర్వహించామని ఈ మొదటి మెడికల్ క్యాంపు కు సుమారు 200 మంది దాకా రోగులు వచ్చి వివిధ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు అలాగే వారు కావలసిన మందులను ఉచితంగా అందించారు అని తెలిపారు ఇలా ప్రతి నెలకు ఒకసారి అన్నా గౌరీ హాస్పిటల్ ద్వారా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తానని తెలిపారు అలాగే ఓ మహిళకు నడవడానికి ఇబ్బంది పడుతుంటే ఆమెకు పరీక్ష చేయగా ఆమెకు మోకాళ్లు చికిత్సకు సుమారు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడంతో ఆమెకు చికిత్స అయ్యే ఖర్చు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని లక్ష్మీ గ్రూప్స్ అధినేత ప్రసాద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్న గౌరీ హాస్పిటల్ సిబ్బంది అనిత వివేక్ కార్తీక్ వీరితో పాటు శ్రీ లక్ష్మీ గ్రూప్స్ టీం శివ చింటూ సోము ధనరాజ్ చందు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

12

ఆదివారం

21 డిసెంబర్ 2025


# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ఉపయోగకరం

**ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు**




**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (కర్ల పాలెం) :** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ఉపయోగకరం అని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ లోని కొత్త నందాయపాలెం మరియు నల్లమోతువారిపాలెం గ్రామాలలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో నాయకులతో కలిసి పాల్గొని గ్రామస్తులు మరియు ఉద్యోగస్తుల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి గ్రామాలలో నిర్వహించిన అవగాహన ర్యాలీలలో పాల్గొన్న ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, కొత్త నందాయ పాలెం గ్రామంలో నిర్వహించిన ర్యాలీ అనంతరం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి తో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు మాస్క్ లు, గ్లౌజ్ లు, హెల్మెట్ లతో కూడిన పారిశుధ్య కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, ప్రతి నెలా మూడవ శనివారం రోజున గ్రామాలలో స్వచ్ఛత పై ఉపయోగకరమైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకం అని కొనియాడారు. ప్రజలు కూడా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో పాల్గొంటూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటానికి సహరించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమాలలో టీడీపీ సీనియర్ నాయకులు ఆట్ల అయ్యప్ప రెడ్డి, నల్లమోతువారిపాలెం టీడీపీ యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జి గరిగంటి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు షేక్ షాహిన్, ఆట్ల మురళి రెడ్డి లు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ఆరోగ్యానికి తొలిమెట్టు




**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** పరిశుభ్రత ఆరోగ్యానికి తొలిమెటి అని కర్లపాలెం మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి అన్నారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని కర్ల పాలెం లో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర సాధనకు అందరూ కృషి చేయాలని కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటండి, ప్లాస్టిక్ నిషేధించండి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోస్ శ్రీనివాసరావు, పద్మావతి ఉపాధ్యాయులు ఇన కొల్లు పోలీసు రావు, సంతోష్, ఉదయ్ కుమార్, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల వసంతరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కరిముల్లా ఖాన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే పల్స్ పోలియో

**పోలియోను నిర్మూలిద్దాం**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 20 :** దేశంలో పోలియో మహామ్మారిని తరిమి వేయాలని ప్రభుత్వం వారు ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిని మోనా అన్నారు పల్స్ పోలియో విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐదేళ్ల లోపు పిల్లలందరిని పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని కోరారు అనంతరం బస్టాండ్ లో ర్యాలీ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయం

**సాల్వేషన్ ఆర్మీ పాస్టర్ బాబురావు**

**శ్రీ భార్గవి హై స్కూల్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (కర్ల పాలెం) :** క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని సాల్వేషన్ ఆర్మీ పాస్టర్ బాబురావు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ భార్గవి హై స్కూల్ నందు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులు క్రీస్తు పుట్టుకను గురించి తెలియజేయ విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ ప్రిన్సిపాల్ లక్ష్మి లతో కలిసి పాస్టర్ బాబురావు మందపాటి పరమానంద కుమార్ లు క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలోని అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. నేటి యువత క్రీస్తు బోధనలను ఆచరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రేమావతి,దివ్య, సునీత, లత రిజ్వానా స్వప్న,బేబీ, లక్ష్మీ ప్రసన్న సాహితీ,సత్య శ్రీ,నవీన్, నాజియా, వసుంధర నాగమ్మ,బిందు లక్ష్మీ దుర్గ, చక్రవర్తి,వేణు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న ఆదివాసి కళలను కాపాడుకోవాలి





- **ఘనంగా ప్రారంభమైన బంజారా జన్ సంఘ్ జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, డిసెంబర్ 20 :** అంతరించిపోతున్న ఆదివాసి కళలను ఆదరించి భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా బంజారా జన్ సంఘ్ పనిచేస్తుందని మాజీ మంత్రి పరసా రత్నం, శ్రీహథిరాంజి బావాజీ ఆలయ వ్యవస్థాపకులుఆలయ వ్యవస్థాపకులు శివ నాయక్ లు పేర్కొన్నారు. బంజారా జన్ సంఘ్ 8 వ జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు శనివారం తిరుపతి గిరిజన భవన్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ మంత్రి పరసారత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతి సాంప్రదాయంలో కలలకు పెట్టింది పేరు అన్నారు. బంజారా, గిరిజన తదితర ప్రాచీన సాంస్కృతిక కళలు మన సంస్కృతిలో భాగం అని అంతరించిపోతున్న ఇటువంటి కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బంజారా జన్ సంఘ్ వ్యవస్థాపకులు మూడే హరి చౌహాన్ నాయక్ , గిరిజన భవన్ వ్యవస్థాపక చైర్మన్ వెంకటరమణ నాయక్ లు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అంటే గిరిజన సంస్కృతి అని ఈ రెండిటిని విడదీయలేమని తెలిపారు. విద్యార్థులలో దాగిన సృజనాత్మకతను వెలికి తీసి అంతరించిపోతున్న కళ లను కాపాడేందుకు విద్యార్థులకు అనుసంధానం చేస్తూ వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తున్నామని తెలిపారు. వంద మంది విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పున ప్రతిభా పురస్కారాలను, మెమెంటో ప్రశంస పత్రాలను, ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయ కళలను నేటితరం విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బంజారా జన సంఘ్ మరింతగా కళలను కళాకారులను ఆదరించి ఆదుకునేందుకు ప్రభుత్వాలు తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆదివారం గిరిజన, దింసా నృత్యాలు జరుగు తుందని తెలిపారు. కాగా శనివారం శ్రీ వెంకటేశ్వర కళ్యాణం గిరిజన దింసా నృత్యం తదితర సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది నాగపట్ల రాజగోపాల్, డివిఎంసి మెంబర్ వెంకటేష్ నాయక్ భారతీయ యువజన సంఘం వ్యవస్థాపకులు వినోద్ రాథోడ్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, బంజారా జన్ సంఘ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లాస్య, తిరుపతి జిల్లా అధ్యక్షులు సౌందర్య నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రియాంక నాయక్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి యువతకు ఎంతో ఆదర్శం ఈ విద్యావంతురాలు

- **కష్టాల కడలి నుండి పోలీస్ కానిస్టేబుల్ వరకు ఆమె సక్సెస్ స్టోరీ..**



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20 :** అన్నమయ్య జిల్లా :- పేదరికాన్ని ఎదిరించి, కట్టుబాట్లను తెంచుకుని ఓ ముస్లిం యువతి పోలీస్ ఉద్యోగాన్ని సాధించింది. ఐదు రూపాయల భోజనం నుండి అనుకున్నది పట్టు వీడకుండా విజయం సాధించింది. ఈ అమ్మాయే ఎందరికో ఆదర్శం. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు. ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందో తెలుగమ్మాయి. పేదరికాన్ని ఎదిరించింది కట్టుబాట్లను తెంచుకొని అవమానాలను దిగమింగుకొని ఇలా ఎన్నో అడ్డంకులు దాటుకుని ఎట్టకేలకు అనుకున్నది సాధించింది. ఈ అమ్మాయి ఏం చేస్తుందిలే అన్నవారితోనే ఏం సక్సెస్ రా అనిపించుకుంది. ఇలా ఈ సక్సెస్ స్టోరీ నేటి యువతరానికి పాఠంగా పనికొస్తుంది. సక్సెస్ సాధించిన ఈమె నలుగురికి ఆదర్శంగా నిలుస్తుంది. ఇక వివరాల్లోకెళ్తే వైఎస్ఆర్ కడప జిల్లాలోని ముద్దనూరు గ్రామానికి చెందిన షేక్ గన్నూర్ హాఫిజున్ ది నిరుపేద కుటుంబం. తల్లితండ్రులు కూలికి వెళ్తేనే జీవనం గడుస్తుంది. కూడుకు లేక ఎన్నో రోజులు పస్తులున్నారు. ఓవైపు తల్లిదండ్రులు పడుతున్న బాధ. మరోవైపు బాగా చదవాలన్న కోరిక. ఇవన్నీ చూస్తూ చిన్నప్పటి నుండి కష్టాలను భరిస్తూనే కాదుకాదు. అనుభవిస్తూనే పెరిగింది. ఈమె మంచి విద్యావంతురాలు కావడంతో తల్లితండ్రులు ప్రోత్సహించారు. తమ కుటుంబాన్ని మార్చేది చదువు ఒక్కటేనని భావించిన తల్లిదండ్రులు ఆర్థిక కష్టాలు, కట్టుబాట్లను ఎదిరించి కూతురిని చదివించారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా హాఫిజున్ కూడా బాగా చదువుకుంది. తల్లిదండ్రులు కూలీనాలి చేయడం చూస్తూ పెరిగిన హాఫిజున్ ఏనాడూ చదువుని నిర్లక్ష్యం చేయలేదు. తల్లిదండ్రులు గర్వపడేలా డిగ్రీ పూర్తి చేసింది. తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ ప్రారంభించింది. కానీ ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో పరిస్థితులు కఠినంగా మారాయి. తల్లితండ్రులు కోరిక మేరకు హాఫిజున్ కు వివాహం చేశారు. పెళ్లి తర్వాత ఇక తన ఆశలు అడియాసలేనని భావించింది. కానీ తల్లిదండ్రులకు ఎదురు చెప్పలేదు. ఓ యువకుడిని వివాహం చేసుకుంది. కానీ ఆమె నిర్ణయాన్ని గౌరవించే భర్త దొరికాడు. దీంతో హాఫిజున్ తన ఉద్యోగ ప్రయత్నాన్ని కొనసాగించింది. చివరకు అనుకున్నది సాధించింది. తాజాగా పోలీస్ కానిస్టేబుల్ జాబ్ సాధించి పుట్టింటివారు, అత్తింటివారు గర్వపడేలా అన్న వాళ్ల నోర్లు మూపించింది. హాఫిజున్ పోలీస్ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్న సమయంలో అనేక ఆటంకాలు ఎదురయ్యాయి. కరోనా మహమ్మారి వీళ్ళ కుటుంబం పై కక్ష సాధించింది. ఆ సమయంలో కన్న తల్లి మరణించింది. కట్టుకున్న భర్త తోడుగా ఉంటాడనుకున్న సమయంలో అనారోగ్యం బారిన పడ్డాడు. ఓవైపు పుట్టింటి బాధలు. మరోవైపు అత్తింటి బాధ్యత ఆమెపై పడింది. ఉద్యోగం వచ్చేవరకు ల్యాబ్ టెక్నిషన్ గా ఉద్యోగం చేస్తూ పుట్టింటిని, అత్తవారింటిని పోషించింది. ఈమెకు కొడుకు పుట్టాడు. ఆ కొడుకును చదివిస్తోంది. ఇలా ఓ వైపు కుంటుంబం, మరో వైపు తన ఆశయం రెండింటిని బ్యాలన్స్ చేస్తూ నెట్టుకొచ్చింది. పేదరికం, ఆర్థిక కష్టాలు వెనక్కి లాగుతున్నా హాఫిజున్ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. మరింత రెట్టించిన ఉత్సాహంతో జీవితంలో సవాళ్లను ఎందుర్కొంది. ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తూ ఎంతో కష్టపడి పోలీస్ ప్రిపరేషన్ కొనసాగించింది. ఆమె కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ప్రిలిమ్స్, ఈవెంట్స్, మెయిన్స్ ను ఎంతో కష్టపడి పూర్తి చేసింది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో షేక్ గన్నూర్ హాఫిజున్ ఎట్టకేలకు కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించింది..

# ఉద్యోగులు అందరూ సమన్వయంతో పనిచేయాలి

**ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు**




**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** గ్రామ పంచాయతీ ఉద్యోగులు అందరూ సమన్వయంతో పనిచేయాలి అని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. సొంత ఆదాయ వనరుల పెంపుకు సాంకేతిక వ్యూహాలు పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమము కర్ల పాలెం ప్రజా పరిషత్ , లో నిర్వహించారు. ఈ శిక్షణను రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ 2025 - 26 పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ కోసం గ్రామపంచాయతీ కార్యదర్శులు , డిజిటల్ అసిస్టెంట్లు ,గ్రామ సర్వేలు , గ్రామ రెవెన్యూ అధికారులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అద్దురి శ్రీనివాసరావు అన్నారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్థానిక ఆదాయ వనరులు పెంపు , సాంకేతికతో వినియోగంలోకి తీసుకురావడం కోసం ఈ శిక్షణ ద్వారా అందరూ మరింత అవగాహన పెంచుకోవాలని తెలిపారు . శిక్షణ అనంతరం పంచాయతీ రెవిన్యూ మరియు సచివాలయ ఉద్యోగులు అందరి సమన్వయంతో పనిచేయాలని అప్పుడు మాత్రమే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు కోసం సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు ఐనంపూడి శ్రీనివాసరావు, డి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు

# రాష్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు

- **ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు- జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్**



**నేటి సాక్షి కొమురం భీమ్ ఆసిఫాబాద్ :** జిల్లా పోలీస్ శాఖ ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందర్భాల్లో వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేయబడుతుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ హెచ్చరించారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తులకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రమాదాలు వాహన యజమానితో పాటు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించే అవకాశముందని, కాబట్టి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్పీ గారు సూచించారు. అలాగే, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, నంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొందరు వాహనదారులు నంబర్ గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా అన్ని వాహనాల నంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగుణంగా సరిగా ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా, రాంగ్ సైడ్ పార్కింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, బాధ్యతారాహిత్యంగా ఓవర్ లోడెడ్ వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్ మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్నందున, జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు. జిల్లా పరిధిలోని ప్రజలు పోలీస్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ కోరారు.

# ఆత్మీయుడికి పాడే పట్టిన మంత్రి పొంగులేటి

- **గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**
- **స్మశానం వరకు వెళ్లి కడ వీడ్కోలు.**
- **ఆత్మీయుడికి కన్నీటితో వీడ్కోలు..!**



**నేటి సాక్షి పాలేరు ,డిసెంబర్ 20 :** రాజకీయం అంటే కేవలం పదవులు... అధికార దర్పం మాత్రమే కాదు.. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ... తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.

**అధికార హెూదా మరచి..**

అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హెూదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.

**పాలేరు శోకసంద్రం...**

సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. "పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# భద్రాచలం సీతారామ కళ్యాణానికి తలంబ్రాలు సిద్ధం



- **భక్తి భావంతో ప్రారంభమైన గోరు తో తలంబ్రాలు వలవడం**
- **రామ్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో మొదలు**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని రామ్‌నగర్‌లో అభయాంజనేయ స్వామి దేవాలయంలో డిసెంబర్ 20న 'గోరు తో తలంబ్రాలు వలవడం' ఘనంగా ప్రారంభమైంది. 2026 మార్చి 27న భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి ఈ అక్షింతలు పంపించనున్నారు. స్థానిక మహిళలు కలిసి భక్తి శ్రద్ధలతో వడ్లు వలిచి, పసుపు కలిపి పవిత్ర అక్షతలుగా తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షురాలు శ్రీమతి అడ్లగట్ల లక్ష్మి నేతృత్వంలో మాద్రిపల్లి మాధురి, మాడవేని స్వప్న, గాలి లతా, గాలి విజయ, గుండంపెల్లి లత, మామిడిపల్లి లక్ష్మి, సల్ల సుజాత, టేకుల శిరీష, కాసోజి లావణ్య, బెజ్జారపు రేఖ లావణ్య, సిద్ధంశెట్టి అనూష, బండ్ల సువర్ణ, చిలుక జమున, రాచకొండ లత, రాంపల్లి శాంత, ఉండ్రాల లక్ష్మి, బింగి యమునా, మాదాసు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**భద్రాచలం కళ్యాణ మహెూత్సవం - దక్షిణ కాశీగా పిలువబడే పవిత్ర క్షేత్రం**

గోదావరి నది ఒడ్డున ఉన్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం రామభక్తులకు ప్రధాన ఆకర్షణ. 17వ శతాబ్దంలో భక్త రామదాసు (కంచర్ల గోపన్న) నిర్మించిన ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి రోజున సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా జరుగుతుంది. ఆగమశాస్త్ర ప్రకారం అభిజిత్ ముహూర్తంలో మాంగళ్యధారణ, ముత్యాల తలంబ్రాలు కురిపించడం ప్రత్యేక ఆకర్షణ. లక్షలాది మంది భక్తులు ఈ కన్నుల పండుగను తిలకించడానికి తరలి వెళ్తారు.

సంప్రదాయంగా కొనసాగుతున్న మహిళల సేవ

రామ్‌నగర్ మహిళలు ఏటా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భద్రాచలం రాములవారికి అక్షింతలు పంపుతున్నారు. ఈ తలంబ్రాలు కళ్యాణ మహెూత్సవంలో స్వామివార్లపై కురిపించబడతాయి. తద్వారా భక్తులకు ప్రసాదంగా వితరణ అవుతాయి. ఈ సేవ ద్వారా స్థానిక మహిళలు తమ రామభక్తిని వ్యక్తం చేస్తూ, గ్రామీణ తెలంగాణలోని సాంప్రదాయ భక్తి భావాన్ని కాపాడుతున్నారు.

## కోలాహాలంగా కోలా సోమశేఖర్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 20 :** మండల కేంద్రమైన చౌడేపల్లి లో పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కోలా సోమశేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆ పార్టీ నాయకుడు గందోడి చరణ్ రాయల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మంచికి మారుపేరుగా నిలిచిన సోమశేఖర్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు అనంతరం అనేక వాహనాలతో కోలా సోమశేఖర్ నివాసం రొంపిచర్లకు వెళ్లి అక్కడ భారీగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు హేమంత్,శ్రీకాంత్, పుంగనూరు నాయకులు రమణా రాయల్, చిన్న రాయల్, నరేష్, శేషాద్రి,అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఎలుగుబంటు సంచారం



**నేటి సాక్షి గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్ ) :** గన్నేరువరం మండల కేంద్రంతో పాటు యస్వాడ ప్రాంతంలో ఏలుగుబంటు సంచారం చేస్తుంది ప్రజలు పాల వ్యాపారులు వ్యవసాయదారులు రాత్రిపూట వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళవద్దని పుల్లెల జగన్ తెలిపారు గొల్లపల్లి తిరుపతి కయ్యం రమేష్ పుల్లెల శ్రీనివాస్ బాలయ్య వ్యవసాయ బావుల వద్ద సాయంత్రం 6 గంటలకు ఏలుకుబంటి సంచరిస్తున్నది వ్యవసాయ పొలాల దగ్గరికి వెళ్లేవారు జాగ్రత్తలు ఉండాలని కోరుతున్నారు

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

**లబ్ధిదారులకు అందించిన బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..**



**నేటి సాక్షి పాలేరు ,డిసెంబర్ 20 :** ఆడపిల్ల పెళ్లి పేదింటికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం అన్నారు క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.. శనివారం కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కల్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ బుర్ర కృష్ణతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ బుర్ర కృష్ణ మాట్లాడుతూ.. ఆడపిల్ల పెళ్ళికి పెద్దన్నల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.. తొలిసారిగా సర్పంచ్ గా ఎన్నికైన తరువాత ఇలాంటి సంక్షేమ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కగూడెం సర్పంచి బుర్ర కృష్ణ , ఉప సర్పంచ్ కొమ్ము ఎల్లమ్మ , వార్డు మెంబర్లు కొమ్ము సుధాకర్ ,కన్నెబోయిన భద్రకాళి, కన్నెబోయిన సురేష్ , కొమ్ము గోపి ,నాయకులు బుర్ర వెంకన్న,బుర్ర వీరబాబు ,బుర్ర మమత ,బుర్ర రజిత ,కన్నెబోయిన తిరపయ్య , బొల్లం లింగరాజు, వల్లెపు గోపాలరావు, గణపారపు వినయ్ , కన్నెబోయిన లింగరాజు తదితరులు పాల్గొన్నారు..

# నూతన పాలకవర్గంను ఘనంగా సత్కరించిన మాజీ ఎమ్మెల్యే

- నూతన గ్రామపంచాయతీ పాలకవర్గంను ఘనంగా సత్కరించిన : మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో గల గాంధీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవవర్గం, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్, పాలకవర్గానికి మరియు మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్, పాలకవర్గానికి మరియు మిర్యాలగూడ మండలం భల్లు నాయక్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు పాలకవర్గానికి, అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందినందున వారందరికీ శాలువాతో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి. యూసుఫ్, ఆంగోతు హాతిరాం నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర



సేవియా నాయక్, కొత్త మర్రెడ్డి ల్, కుర్ర శ్రీను నాయక్, సైదులు రెడ్డి, కుర్ర కాంతి కృష్ణ కాంత్ నాయక్, మాలావత్ రవీందర్ నాయక్ పెరుమాళ్ళ శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు, ధనావత్ ప్రకాష్ నాయక్, కనిగిరి శ్రీనివాస్, ఊట్కూరి లింగారెడ్డి, సచిన్ నాయక్, రమావత్ వినోద్ నాయక్, గుండా సీతారాములు, రమేష్ నాయక్, అనిల్ నాయక్, బుజ్జి బాబు నాయక్, గూగులోతు కిషన్ నాయక్, నాగు నాయక్ తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గం




- స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాలు

**నేటి సాక్షి 20 పాములపాడు :** మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ జి రామ్ జి పేరు పెట్టడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు అన్నారు . పాములపాడు మండల కేంద్రమైన స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర కళ్ళకు నల్లని గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం మేకల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు 18 లక్షల జాబ్ కార్డులను తొలగించారని వారి ఆగ్రహం వ్యక్తం చేశారు ఉపాధి కూలీలకు ఉపాధి పని దినాలు పెంచాలన్నారు ఎన్ఆర్ఈజీఎస్ నిధులలో ఉపాధి కూలీలకు కనీసం 20 శాతం కూడా అందడం లేదన్నారు పేరు మార్చినంత మాత్రాన ఉపాధి కూలీలకు ఏం ప్రయోజనం చేకూరుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా మార్చిన పేరు తిరిగి అలాగనే కొనసాగించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి స్వామన్న నాయకులు టి వెంకటేశ్వరరావు ఎస్ బాలయ్య ప్రజాసంఘాల నాయకులు కలబండి అంకన్న షేక్షావలి ఎస్ ముర్తుజావలి సాయికృష్ణ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సిఐటియు హమాలి నాయకులు పాల్గొన్నారు

# తిమ్మాపూర్ నూతన సర్పంచ్ బాస శ్రావణ్ ఔదార్యం

- తన 5 ఏళ్ల గౌరవ వేతనం పాఠశాలకు దానం
- విద్యా వాలంటీర్లకు పదవీకాలం మొత్తం జీతం

**నేటి సాక్షి - ఇబ్రహీంపట్నం ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బాస.శ్రావణ్ తమ పదవీకాలం మొత్తం 5 సంవత్సరాల గౌరవ వేతనాన్ని గ్రామ పాఠశాలకు అందజేస్తూ ఔదార్యం చాటుకున్నారు. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత గుర్తించిన యువ సర్పంచ్, విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించాలనే ఉద్దేశంతో ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించారు. ప్రతి నెలా తనకు వచ్చే గౌరవ వేతనం రూ. 6,500కు తన సొంత డబ్బులు రూ. 3,500 కలిపి మొత్తం రూ. 10,000ను ఇద్దరు వాలంటీర్లకు జీతభత్యాలుగా అందించనున్నారు. ఈ నిర్ణయం శనివారం పాఠశాలలో జరిగిన ఘన కార్యక్రమంలో ప్రకటించారు.

## పాఠశాలలో ఘన సన్మానం: ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



సర్పంచ్ బాస శ్రావణ్‌ను ఘనంగా సన్మానించారు. వారి భవిష్యత్తుకు ఈ ఔదార్యం మేలుచేస్తుందని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు కూడా ఈ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ అభినందాలు తెలిపారు. "విద్య ద్వారానే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది. మా గ్రామ పిల్లల చదువుకు ఈ సహకారం గొప్ప మార్పు తీసుకురావాలి" అని సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహాన్ని మేల్కొల్పింది.

## గ్రామీణ విద్యా వ్యవస్థకు మార్గదర్శకం

ఈ ఔదార్యం గ్రామీణ తెలంగాణలో విద్యా వ్యవస్థలో ఉన్న సవాళ్లను ఎదుర్కొనే మార్గదర్శకంగా మారింది. ఉపాధ్యాయుల కొరత వల్ల బాధపడుతున్న పలు గ్రామ పాఠశాలలకు ఇలాంటి స్థానిక నాయకుల సహకారం అవసరమని నిపుణులు అంటున్నారు. బాస్ శ్రావణ్ వంటి యువ నాయకులు ముందుంచే ఈ ఉదాహరణలు ఇతర గ్రామాల్లో కూడా ప్రేరణగా మారతాయని అంచనా. ఈ నిర్ణయం ద్వారా తిమ్మాపూర్ గ్రామ పిల్లల చదువు మరింత బలపడి, వారి భవిష్యత్తు ప్రకాశవంతమవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# గొర్రెలు కాస్తున్న పదవ తరగతి విద్యార్థి.....!?

బ్రతిమాలిన కనుకరించలేదు... విద్యార్థి తండ్రి ఆవేదన..... విద్యార్థి తండ్రి కురువ జోగు రాములు...



**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 20 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఉన్న ఒక పాఠశాలలో పదో తరగతి లో బాలుడు చదువుతున్నాడు. పాఠశాలలో చేసిన తప్పుకు పదో తరగతి చదువుతున్న విద్యార్థి బాలుడుని పాఠశాల యజమాన్యం మా పాఠశాలకు రావద్దు అంటూ తండ్రిని పిలిపించి పంపడం జరిగిందని శనివారం మరికల్ గ్రామంలో చర్చనీయా అంశమైంది. దీంతో పదో తరగతి చదువుతున్న ఆ బాలుడు చదువుకు దూరమై గొర్రెలు కాసే పనిలో పెట్టారని చర్చించుకుంటున్నారు. పదో తరగతి పూర్తయ్యే వరకు ఎగ్జామ్ రాయలేక.... చివరకు గొర్రెలు కాసేందుకు పంపిస్తారా అంటూ చర్చించుకుంటున్నారు. ఇట్టి విషయంపై విద్యార్థి తండ్రి అయిన కురువ జోగు రాములుని జరిగిన సంఘటనపై వివరణ అడగా నా కొడుకు తప్పు చేశాడు కానీ క్షమించి పదో తరగతి పూర్తయ్యే వరకు చదివించాలని పాఠశాల యజమానాన్ని కోరిన పట్టించుకోలేదన్నారు. దండం చేస్తానన్నా పట్టించుకోలేదన్నారు. నెల రోజులుగా ఏమి చేయలేక గొర్రెల కాపరిగా పంపించడం జరిగిందని ఆయన వివరించారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి నా కొడుకును పదో తరగతి పరీక్షలు రాసేటట్లు చూడాలని తండ్రి కురువ జోగు రాములు కోరారు. ఇట్టి విషయంపై పాఠశాల కరెస్పాండెంట్ను వివరణ కోరగా విద్యార్థి చేసిన తప్పుకు పాఠశాల నుండి పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

# పోలియో చుక్కలు వేయిద్దాం..

చిన్నారులను పోలియో మహమ్మారి నుండి కాపాడుదాం

బాపట్ల నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సౌపాటి గ్లోరీ



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం) :** నిండైన జీవితానికి రెండే చుక్కలు ఒక సంవత్సరం నుండి 5 సంవత్సరం వరకు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అని బాపట్ల నియోజకవర్గ ప్రజలకు బాపట్ల నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సౌపాటి గ్లోరీ యానెట్ పిలుపునిచ్చారు. ఈ పోలియో చుక్కలు మీ ఇంటికి దగ్గరగా ఉన్నపోలియో నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన కేంద్రాలకు మీ చిన్నారులను తీసుకెళ్లి పోలియో చుక్కలు 1.నుండి 5.సం. లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఇది మీ బిడ్డ పోలియో మహమ్మారి బారిన పడకుండా అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం అని అన్నారు.

# కోరుట్ల బస్టాండ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

గుర్తుతెలియని వ్యక్తి మృతి



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ఈ డిసెంబర్ 20 మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. మృతదేహాన్ని తక్షణమే కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో స్థానికులు సహాయానికి పరుగెత్తారు, అయితే ప్రాణాలు కాపాడలేకపోయారు.

## మృతుడి గుర్తింపు కోసం పోలీసుల పిలుపు

మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు ఆయనను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రచురితమైన ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే స్థానిక కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సంప్రదించాల్సిన నంబర్లు:SI కోరుట్ల: 8712656790, CI కోరుట్ల: 8712656820

# ఘంటసాల జయంతి పాటల పోటీల్లో...

గాయని సరస్వతి కి ద్వితీయ బహుమతి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఘంటసాల 103వ, జయంతి సందర్భంగా సూర్యాపేట లో శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక బుర్రి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా బాలభవన్ లో శనివారం పాటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కాట్రావత్ సరస్వతి, తిక్క శంకరయ్య చిత్రంలోని కోవెల ఎరుగని దేవుడు కలడని పాటను ఆలపించినందుకు ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు గాయని సరస్వతి తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ కళావేదిక సభ్యులు ఏలె సత్యనారాయణ, జె శ్రీనివాస్ చారి, కందుకూరి సుదర్శన్, ఎం సత్యనారాయణ చారి,కే మురళీధర్ గుంటోజు సత్యనారాయణ చారి నవ్య కళానికేతన్ రామ రంగారావు, ప్రతాప్ కళాబృందం సరస్వతిని ప్రత్యేకంగా అభినందించారు.

# గోకులం షెడ్లు ను త్వరగా పూర్తి చేయాలి

గోకులం షెడ్లు ను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి రాజు , ఎంపిడిఓ, చంద్రశేఖర్



**నేటి సాక్షి 20 పాములపాడు :** వికసిత్ జి రాంజీ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన గోకులం షెడ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎం వి ఎన్ రాజు ఆదేశించారు పాములపాడు గ్రామంలోని చిన్న స్వాములు లబ్ధిదారుడు నిర్మిస్తున్న గోకులం షెడ్లను శనివారం ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మినీ గోకులం షెడ్లలో ఆరు పశువులు ఉండే విధంగా లబ్ధిదారులు నిర్మించుకోవాలన్నారు 2 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే సబ్సిడీ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఏపీవో జయంతి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# తప్పుడు ఫిర్యాదు చేసిన ఆర్టీసీ అధికారులపై కేసు నమోదు చేయాలి

- జర్నలిస్టులపై తప్పుడు ఫిర్యాదు చేసిన ఆర్టీసీ అధికారులపై కేసు నమోదు చేయాలి
- సీఎం, డిజిపిని కలిసి జరిగిన విషయాన్ని వివరిస్తాం
- జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉ ధృతం చేస్తాం




**నేటి సాక్షి,నారాయణ పేట డిసెంబర్ 20 :** మీడియా కవరేజ్ కి వెళ్లిన జర్నలిస్టులపై కుట్రపూరితంగా గతంలో ఆర్టీసీ శాఖకు సంబంధించిన సమాచారం కోరినందుకు జర్నలిస్టులు అడిగిన సమాచారం ఇస్తే ఎక్కడ తమ బండారం బయటపడుతుందోనని... తమ ఉద్యోగ భవిష్యత్తుకు ఇబ్బంది అవుతుందని ముందస్తు ఆలోచనతో కుట్రపూరితంగా జర్నలిస్టులపై తప్పుడు ఫిర్యాదు చేసి కేసులు పెట్టించిన ఆర్టీసీ అధికారులపై తక్షణమే కేసులు నమోదు చేయాలని నారాయణపేట జిల్లాకు చెందిన జర్నలిస్టు సంఘాల నాయకులు శనివారం సాయంత్రం నారాయణపేట పోలీస్ స్టేషన్లో సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. సీఎం, డిజిపిని కలిసి నారాయణపేట ఆర్టీసీ శాఖలో జరిగిన అక్రమాలను సాక్షాదారులతో సహా నిరూపిస్తామన్నారు. యుక్త వయసులో ఉన్న విద్యార్థులు విద్యార్థినిలు చీకటి సమయం వరకు బస్సు కోసం ఎదురు చూడగా నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థులను విద్యార్థి సంఘాల నాయకులను రెచ్చగొట్టిన ఆర్టీసీ అధికారులపై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్, డిజిపి దృష్టికి తీసుకువెళ్లి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# యూరియా నమోదు యాప్ పై రైతులకు అవగాహన



- వివరాలను యాప్ లో నమోదు చేయాలి
- డీలర్లు ఈ-పాస్ ఆధారంగా యూరియా విక్రయించాలి
- వ్యవసాయ శాఖ అధికారి సైదా నాయక్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి & ఏడీఏ ఇన్‌చార్జి సైదానాయక్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు యూరియాను సులభంగా మరియు త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో రైతులు తెలుసుకొని, యాప్‌లోనే బుకింగ్ చేసుకుని, సంబంధిత షాప్ వద్ద ఆధార్ కార్డు మరియు మొబైల్ ఫోన్‌తో హాజరై సులభంగా యూరియాను పొందవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా పారదర్శకత పెరుగుతుందని, యూరియా బ్లాక్ మార్కెట్‌కు అవకాశమే ఉండదని అన్నారు. యాప్ వినియోగంపై ఎలాంటి సందేహాలున్న రైతులు తమకు సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా ఎరువుల డీలర్లు ఈ-పాస్ ఆధారంగా యూరియా విక్రయించాలని, రోజువారీ రికార్డులను అప్డేట్ చేస్తూ ఉండాలని, లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ వెంకన్న ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

- తుమ్మలగుంటలోశ్రీ కళ్యాణ వెంకన్న ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు
- ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి సమీపంలోని తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుమల తరహాలో ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంతో పాటు గ్రామ పరిసరాల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ పరిసరాల్లో పనులు ప్రారంభం చేయగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా వివిధ రకాల పుష్పాలంకరణలు, విద్యుత్తు వెలుగులు మధ్యన ఆలయం కనువిందు చేయనుంది. దేశ, విదేశాల నుంచి 108 రకాల పుష్పాలు తెప్పిస్తున్నారు. కళ్ళు మిరుమిట్లు గొలిపేలా విద్యుత్ దీపాల అలంకరణలు, పలు రకాల పండ్లు, పచ్చని పందిళ్లు భక్తులకు స్వాగతం పలికేందుకు తుమ్మలగుంట ఆలయం ప్రత్యేకంగా ముస్తాబవుతోంది.

## జిల్లా నలుమూలల నుంచి..

తిరుమల శ్రీవారి ఆలయంలో తెరచుకునే వైకుంఠ ద్వారంలో వెళ్లలేని భక్తులు అదే రీతిలో ఏర్పాటు చేస్తున్న తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ వైకుంఠ ద్వారం దర్శనానికి వస్తుంటారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధికంగా తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ నిర్వాహకులు అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన ప్రత్యేకంగా అభిషేకం, పూజాదికాలను నిర్వహించనున్నారు. .

## ఏర్పాట్లుపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమీక్ష

వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లుపై ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆలయ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులతో కలసి ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశికి చేపట్టే ఏర్పాట్లు పనుల నిర్వహణపై ఆరా తీశారు. ఇప్పటికే ఆలయం వద్ద తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు చంద్రగిరి డీఎస్పీ కార్యాలయంలో లేఖను అందించారు. పోలీసుల సూచనల మేరకు ఆలయం ముందు సమీపంలో ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలో అధిక రద్దీ ఏర్పడిన సమయంలో భక్తుల నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో నల్లందుల సుబ్బరామిరెడ్డి, పలువురు అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏందబ్బా తహశీల్దార్ తీరు..!-ఆమె ఎక్కడున్నా ఇంతే..!



- ప్రజలనే కాదు..కార్యాలయ సిబ్బందిని కూడా వేధింపులకు గురి చేయడమే ఆమె దినచర్య..

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20 :**అన్నమయ్య జిల్లా :- ఆ తహశీల్దార్ ఎక్కడ ఉన్నా వివాదాలకు కేంద్ర బిందువుగా మారిపోతున్నారు. ప్రాంతం ఏదైనా సరే ఆమె తీరు, ప్రవర్తనలో ఏ మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ఆమె తన కిందిస్థాయి అధికారులు, సిబ్బంది పై కాకుండా సమస్యల కోసం కార్యాలయానికి వెళ్లే ప్రజల పై కూడా నోరు పారేసుకుంటూ నిత్యం వార్తాపత్రికలు, న్యూస్ చానల్స్ కు ఎక్కుతుంది. అసలు ఆ తహశీల్దార్ ఎవరు. ఎక్కడ ఉంటుందో ఓ లుక్కేద్దాం. అన్నమయ్య జిల్లా వీరబల్లి మండల కేంద్రమైన స్థానిక తహశీల్దార్ గా పనిచేస్తున్న ఖాజాబీ అనునిత్యం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది. తనకు 2 నెలల నుంచి జీతాలు చెల్లించకుండా తనతో వెట్టిచాకిరి చేయిస్తూ వేధింపులకు గురిచేస్తుందంటూ తహసిల్దార్ ఖాజాబీ పై అటెండర్ అరుణ తీవ్ర స్థాయిలో ఆరోపించింది. జీతం బిల్లులు పై సతకం పెట్టకుండా ఇబ్బందులకు గురి గురిచేస్తుందంటూ తహసిల్దార్ కార్యాలయం వద్ద మీడియా ఎదుట అటెండర్ అరుణ వాపోయారు. తాను 6 నెలల క్రితమే రాజంపేట నుంచి డిప్యూటేషన్ పై వీరబల్లి కి వచ్చానని అప్పటి నుంచి తహసిల్దార్, అక్కడ పనిచేసే కొందరు ఉద్యోగులు సైతం తనను వేధింపులకు గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు అంటూ అటెండర్ అరుణ మీడియా ఎదుట వాపోయారు. వాళ్లకు సపర్యాలు చేయడమే దినచర్య అని మీడియా ముందు కన్నీటి పర్యంతమయ్యింది. మీడియా ఎదుట అటెండర్ అరుణ మాట్లాడుతుండగా ఆమెపై చేయి చేసుకోవడానికి వచ్చి లోపలికెళ్ళంటూ అటెండర్ అరుణ పై మీడియా ఎదుటే తహశీల్దార్ ఖాజాబీ చిందులేసింది. వీడియోపై దౌర్జన్యం చేస్తూ వీడియో తీయొద్దంటూ మీకు ఇక్కడికి ఎవరమ్మన్నారంటూ మీడియా పై కూడా తహశీల్దార్ ఖాజాబీ తన ప్రతాపాన్ని చూపింది. తహసిల్దార్ ఖాజాబీ ని వివరణ అడిగినందుకు వెళ్తే నా రూటు ఇంతే. నా రూటే సపరేటు. మీకు ఇష్టం వచ్చింది రాసుకోండంటూ ఇక్కడ ఎవరు భయపడే వాళ్ళు లేరంటూ దానికి వత్తాసు పలకడానికి మీరంతా వచ్చారా అంటూ మీడియాపై తన అక్కస్సును వెలగక్కింది. కార్యాలయం కు వచ్చిన ప్రజలను విచారిస్తే ప్రతి అందరిపై ఇలాగే వ్యవహరిస్తా ఉందని వచ్చిన వారికి సరైన గౌరవం కూడా ఇవ్వకుండా ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తా ఉందని పనితనం లేకపోగా వచ్చిన వారిపై కసుబుసు లాడుతుందని ప్రజలు వాపోయారు. మీడియాపై చిందులేసి ప్రజల వద్ద విమర్శలు పాలవుతున్న ఈమెపై చర్యలు తీసుకోవాలని మీడియా కోరుకుంటుంది..

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

## స్పెషల్ అధికారి రాజు, ఎంపిడిఓ, చంద్రశేఖర్



**నేటి సాక్షి 20 డిసెంబర్ పాములపాడు :** ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి పాములపాడు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని చేపట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని మండల కేంద్రమైన ఆదర్శ పాఠశాల కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ అధికారి రాజు తహసీల్దార్ సుభద్రమ్మ ఎంపీడీవో చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రత, మొక్కలు నాటడం ప్రాముఖ్యత, ప్లాస్టిక్ వినియోగం నివారణ వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు శుభ్రంగా ఉండి, మీ ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటే మీ గ్రామాన్ని కూడా శుభ్రంగా ఉంచుకున్నట్టే” అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర ఫిజికల్ డైరెక్టర్ సాయి కృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# రవాణాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, రవాణాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా ఓకే నెంబర్ ప్లేట్ తో తిరుగుతున్న రెండు టాటా ఏస్ వాహనాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఓకే నెంబర్ ప్లేట్ తో ఉన్న ఈ వెహికల్స్ లో స్కూల్ పిల్లల ట్రాన్స్పోర్ట్ కోసం వినియోగిస్తున్నట్లుగా గుర్తించారు. సీజ్ చేసిన వాహనాలను జగిత్యాల బస్ డిపో కి తరలించారు. ఈ తనిఖీల్లో ఎంవిఐ లు అభిలాష్, రియాజ్, కానిస్టేబుల్ రవి, హోంగార్డులు అశోక్, సునీల్ పాల్గొన్నారు.

# చెట్టుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య



**నేటి సాక్షి కొమరసిఫాబాద్ :** ఈరోజు ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో గొల్లగుడా గ్రామం ఈదులవాడ gp, ఆసిఫాబాద్ మండలం లో ఉప్పరి లచ్చయ్య (58 సం,లు) అనే వ్యక్తి గత 2 నెలల నుండి మద్యానికి బానిసై మరియు పత్తి పంటకు నష్టం వాటిల్లడం, ఆశించిన దిగుబడి రాకపోవడం తో నిన్న తేదీ 19.12.2025 సాయంత్రం తన పొలంలో ఉన్న చెట్టుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఆసిఫాబాద్ పి. బాలాజీ వర ప్రసాద్ గారు తెలిపారు. ఈ సంఘటన పై ఈరోజు అనగా తేదీ 20.12.2025 ఉదయం 08:00 గంటలకు మృతిని భార్య ఉప్పరి లక్ష్మి (43 సం.) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగినది అని తెలిపారు.

# గాంధీజీ విగ్రహం వద్ద నిరసన

## నేడు అజీజ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ..



**నేటి సాక్షి శంకర్‌పల్లి: డిసెంబర్ 20 :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగించినందుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల అజీజ్ నగర్ లో నేడు ఆదివారం ఉదయం గాంధీజీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీమ్ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రెటరీ వంశీ చంద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసిలు, నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని భీమ్ భరత్ కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# వీడు మామూలోడు కాదు..

## ఏకంగా 22 కార్లను దొంగతనం చేసిన ఏఎస్ఐ కొడుకు..





- ఐదుగురు విద్యార్థుల బలితో బయటపడ్డ బాగోతం..

**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20 :**అన్నమయ్య జిల్లా :- అతనో బాధ్యతాయుతమైన పోలీసు అధికారి కుమారుడు. తండ్రి అధికారాన్ని, ఖాకీ చొక్కా అండను అడ్డుపెట్టుకుని సమాజంలో రక్షణ కల్పించాల్సింది పోయి ఏకంగా నేర సామ్రాజ్యాన్నే సృష్టించాడు. దారి దోపిడీలు, గంజాయి విక్రయాలు మాత్రమే కాకుండా, ఏకంగా 23 ఖరీదైన కార్లను చోరీ చేసిన వైనం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం రేపుతోంది.

### ఐదుగురు విద్యార్థుల బలితో బయటపడ్డ బాగోతం..

ఈ నెల 4న నాదెండ్ల మండలం గణపవరం బైపాస్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. అయితే ఇది సాధారణ ప్రమాదం కాదని పోలీసుల విచారణలో తేలింది. నిందితుడు వెంకటనాయుడు తన ముఠాతో కలిసి 'నకిలీ బ్రేక్ ఇన్‌స్పెక్టర్' అవతారమెత్తి, డబ్బులు వసూలు చేసేందుకు హైవేపై ఓ భారీ లారీని ఆపాడు. ఆ లారీని వెనుక నుంచి వచ్చిన విద్యార్థుల కారు ఢీకొనడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. సీసీ ఫుటేజీ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులకు వెంకటనాయుడి అసలు రంగు బయటపడింది.

### 23 కార్ల చోరీ..

నకిలీ నంబర్లతో దందావెంకటనాయుడు ఒక భారీ ముఠాను ఏర్పాటు చేసుకుని కార్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తాజాగా నరసరావుపేట పోలీసులు 8 కార్లను స్వాధీనం చేసుకోగా, గతంలోనే మరో 10 కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా మొత్తంగా 23 కార్లను చోరీ చేసినట్లు నిర్ధారణ అయింది.ఎలా చోరీ చేస్తారంటే ఫైనాన్స్ కార్లను లేదా దొంగిలించిన కార్లను తీసుకొచ్చి వాటికి ఫేక్ నంబర్ ప్లేట్లు తగిలించి ఇతరులకు తక్కువ ధరకే విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.

### తండ్రి అండతో 15 ఏళ్ల అరాచకం...

నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్సైగా పనిచేస్తున్న శ్రీనివాసరావు, తన కుమారుడు చేస్తున్న అరాచకాలకు అండగా నిలిచినట్లు ఆరోపణలు వస్తున్నాయి. 2023లో కోటప్పకొండ వద్ద రూ.2వేల నోట్ల మార్పిడి పేరుతో రూ.50 లక్షలు దోచుకున్న కేసులోనూ వెంకట నాయుడు ప్రధాన నిందితుడు. కుమారుడిపై కేసులు నమోదు కాకుండా తండ్రి తన అధికారంతో ఎప్పటికప్పుడు అడ్డుకుంటున్నట్లు తేలడంతో, పల్నాడు ఎస్పీ తీవ్రంగా పరిగణించి ఏఎస్సై శ్రీనివాసరావును సస్పెండ్ చేశారు. ఏఎస్సై 15 ఏళ్లుగా నరసరావుపేటలోనే పనిచేస్తున్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కుమారుడు వెంకటనాయుడు దందాలు చేసినట్లు, ఫైనాన్స్ కార్లను తీసుకొచ్చి ఫేక్ నంబర్లతో ఇతరులకు తక్కువ ధరకే అమ్మడం, గంజాయి క్రయవిక్రయాలు చేసినట్లు ఆరోపణలున్నాయి. వీటన్నింటి విషయంలో కుమారుడిని ఎప్పటికప్పుడు రక్షిస్తూ అరాచకాలకు అండగా నిలిచినట్లు తేలడంతో ఏఎస్సైని మొదట వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఇటీవల సస్పెండ్ చేశారు.

### క్రైమ్ హిస్టరీ మామూలుగా లేదు..

వెంకటనాయుడి నేర చరిత్ర ఈనాటిది కాదు. 2023లో కోటప్పకొండ వద్ద ఓ భారీ దోపిడీకి స్కెచ్ వేశాడు. రూ. 2 వేల నోట్ల మార్పిడికి రూ. 10 లక్షల కమీషన్ ఇస్తానని ఆశ చూపాడు. తీరా బాధితులు వచ్చాక వారి కారుతో పాటు రూ. 50 లక్షలు దోచుకున్నాడు. ఈ కేసు అప్పట్లో సంచలనం సృష్టించింది. ఫైనాన్స్ కట్టలేక సీజ్ అయిన కార్లను, లేదా ఇతర మార్గాల్లో వచ్చిన కార్లను ఈ ముఠా సేకరిస్తుంది. వాటికి ఫేక్ నంబర్లు తగిలించి అమాయకులకు తక్కువ ధరకే అంటగట్టేవాడు. కేవలం కార్ల చోరీలే కాదు, గంజాయి క్రయవిక్రయాలు కూడా చేసినట్లు ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి. కోటప్పకొండ కేసులో తండ్రి పాత్రపై ఎప్పటి నుంచో ఎస్పీ కార్యాలయంలో ఫైల్ పెండింగ్‌లో ఉండటం గమనార్హం. చివరకు ఐదుగురు విద్యార్థుల ప్రాణాలు పోయాక గానీ ఈ ఖాకీ పుత్రుడి అరాచకానికి అడ్డుకట్ట పడలేదు..

# వైయస్ జగన్ నివాసం వద్ద జగన్, కేసీఆర్, కేటీఆర్ కటౌట్




**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20:** అన్నమయ్య జిల్లా :- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా పక్క రాష్ట్రం కర్ణాటకలో కూడా హడావిడి మొదలైంది. డిసెంబర్ 21వ తేదీన వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు ను పురస్కరించుకొని బెంగళూరు, ఏపీ అలాగే తెలంగాణ రాష్ట్రాల్లో జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన ఫ్లెక్సీలు, కటౌట్లు సందడి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గ్రాండ్ గా చేసేందుకు అటు వైసీపీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు పార్టీ నుంచి కూడా కీలక ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రక్త దానాలు కూడా జరగనున్నాయి. ఇలాంటి నేపథ్యంలో తాడేపల్లి లో ఉన్న వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇంటి ముందు వెలిసిన ఓ కటౌట్ అందరినీ ఆకట్టుకుంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగన్, కేటీఆర్ అలాగే కేసిఆర్ ఫోటోలు ఉన్న ఫ్లెక్సీ ని తయారు చేసి తాడేపల్లి నివాసం వద్ద ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన ఫోటో ఇప్పుడు వైరల్ గా మారింది. ఇది చూసిన వైసీపీ అలాగే గులాబీ పార్టీ శ్రేణులు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. ఏపీలో జగన్ మోహన్ రెడ్డి ఇటు తెలంగాణలో చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి కాబోతున్నట్లు ఇప్పటినుంచే ఈ పోస్టులు వైరల్ చేసి కామెంట్లు చేస్తున్నారు. గురువు అలాగే శిష్యుడిని ఈ ఇద్దరు బడా నాయకులు ఓడించడం గ్యారంటీ అంటున్నారు. ఇక ఈ ఫ్లెక్సీలు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో గులాబీ పార్టీతో వైసిపి పొత్తు పెట్టుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఖమ్మం, నల్గొండ లాంటి జిల్లాల్లో జగన్మోహన్ రెడ్డికి అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి కి మంచి ఫాలోయింగ్ ఉంది. అలాంటి ప్రాంతంలో గులాబీ పార్టీ గెలవడం చాలా కష్టతరం అవుతోంది. అందుకే జగన్మోహన్ రెడ్డితో కలిసి కెసిఆర్ వెళ్లరున్నారట. పొత్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని స్కెచ్ వేశారట. మన సర్పంచ్ ఎన్నికల సమయంలో కూడా ఖమ్మంలో వైసిపి సపోర్ట్ తో గులాబీ పార్టీ చాలా మంది సర్పంచులను గెలిపించుకుంది. అదే స్ట్రాటజీని 2028 ఎన్నికల సమయంలో అమలు చేయాలని జగన్ తో పాటు కేసీఆర్ స్కెచ్ లు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి నేపథ్యంలోనే దానికి సంకేతంగా ఈ కటౌట్ ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు..

# చౌడేపల్లిలో చిన్నపిల్లల అమ్మకాల ముఠా సభ్యులు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 20 :** పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలో గత రెండు మూడు సంవత్సరాలనుండి ఇద్దరు ముగ్గురు పిల్లలు కనిపించకుండా పోయారు.ఐతే అందులో బూరగపల్లికి చెందిన అమ్మాయి ఆచూకి ఇప్పటివరకు కనుగొనలేదు. ఐతే పట్టణంలో ఒక కుటుంబం చిన్నపిల్లలను అమ్ముతున్నట్లు తెలుసున్న ఒక స్వచ్చంద సేవా సంస్థ సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాది గీత వారి పై నిఘా ఉంచి శనివారం ముఠాసభ్యులలో ఒకరిని అడుగగా నిజమేనని, ఎవరికైనా కావాలంటే ఫలాన చోట వాళ్ళతో సంప్రదించాలని తెలియజేసింది.ఈ విషయం స్థానిక పోలీసులకు, ఐసిడిఎస్ అధికారులకు పిర్యాదుచేయగా పక్కా ఆధారాలతో పట్టుకోవాలని, సదరు కుటుంబ సభ్యుల పై నిఘా ఉంచుతామని వారు తెలియజేశారు.ఈ చిన్న పిల్లల అక్రమ రవాణా పై సుమోటో గా కేసు నమోదు చేసుకొని సదరు అనుమానిత వ్యక్తుల కదలికలను,వారి ఫోన్ కాల్ డేటాను, సాంకేతికతను ఉపయోగించి, పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయడం వలన నిజానిజాలు బయటకు వస్తాయని పలువులు అంటున్నారు.ఐతే ఇప్పటి వరకు మండలంలో బాలికలు చాలా వరకు కనబడలేదని వారు అన్నారు. పట్టణంలో గల సిసి కెమెరాలను పరిశీలిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని వారుతెలియజేశారు. అంతే కాకుండా బడుగు బలహీన వర్గాలైన వారిని టార్గెట్ చేసి, వారి వద్దనుండి యాభైవేలుకు కొనుగోలు చేసి, విశాఖపట్నం,విజయవాడ లలో లక్షల్లో అమ్మినట్లు పట్టణమంతా గుసగుసలు వినిపిస్తున్నాయి.కావున సంబందిత అధికారులు తక్షణం అనుమానితులను తమ ఆద్వర్యంలో తమదైన శైలిలో విచారణ ప్రారంబించి, వారి కాల్ డేటా ఆధారంగా అసలైన నిందితులను పట్టుకోవచ్చునని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# 108 మాతా శిశువు అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలి

### పేట జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర....



**నేటి సాక్షి,నారాయణపేట డిసెంబర్ 20 :** నారాయణపేట జిల్లా: నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాల్లోని గ్రామాల్లోని ప్రజలు అత్యవసరంగా అప్పుడే పుట్టిన నవజాత శిశువు, మరియు చిన్న పిల్లలకు అత్యవసరంగా ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వెంటనే 108కి ఫోన్ చేసి,, మాత శిశువు అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా సూపర్వైజర్ రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు, అత్యవసర సమయంలో మత శిశు మరియు అంబులెన్స్ లో వెంటిలేటర్ సదుపాయం మరియు ఆక్సిజన్ సౌకర్యం మరియు మందులు మరియు శిక్షణ పొందిన టెక్నీషియన్ కూడా అందుబాటులో ఉంటూ మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికిలేదా హైదరాబాద్ నీలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా తరలిస్తారు.

# పలు ప్రవేట్ బస్సులపై ఆర్టిఓ అధికారులు కొరడా..

### దాదాపు లక్షన్నరకు పైగా చలానా..



**నేటి సాక్షి, అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 20 :** అన్నమయ్య జిల్లా :- మదనపల్లి పట్టణ పరిధిలోని బెంగళూరు రోడ్డు దరిదాపున శనివారం ఆర్టిఓ అధికారులు కాపు కాచి అనధికారంగా బెంగళూరుకు నడుపుతున్న ప్రైవేటు బస్సులపై కొరడా జులిపించారు. ఇష్టారాజ్యంగా నడుపుతున్న వాహనాలపై రవాణా శాఖ అధికారులు అపరాధరుసుం విధించడం సబబేనంటూ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే వాహనాలపై నిరంతరం రవాణా శాఖ అధికారులు కొరడా జులిపించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఆర్టీవో అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలపై ఏకధాటిగా దాడులు చేశామని రెండు ప్రైవేటు బస్సులతో పాటు ఇతర వాహనాలపై అపరాధ రుసుం విధించామని ఈ దాడుల్లో లక్షన్నరకు పైగా వసూలు చేశామని ఈ దాడుల్లో అధికారులు ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావ్, ఎంవిఐలు దినేష్ చంద్ర, శివలింగయ్య, శ్రీహరి, సిబ్బంది రమేష్ తదితలు పాల్గొన్నారని తెలిపారు..

# శ్రీశైలం సేవకు వెళ్లి మహిళ మృతి

### వేంపల్లి వెంకట్రావు పేటలో విషాదం



**నేటి సాక్షి - మల్లాపూర్ ( పెంబి మహేష్ ) :** మల్లాపూర్ మండలం వేంపల్లి వెంకట్రావుపేటకి చెందిన మహిళా శ్రీశైలంలో మృతి చెందడంతో విషాదం నెలకొంది. స్థానికులు వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మ్యాడారపు లక్ష్మి వారం రోజుల క్రితం శ్రీశైల దేవస్థానంలో సేవకై, మెట్ పల్లికి చెందిన బృందంతో వెళ్ళింది. చివరి రోజు ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మరణానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.